జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php



చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాపాలన

న్యూస్ ఈజ్ రైట్

6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004

వివరాలకు సంప్రదించండి : 8886022523



సంపుటి 5 సంచిక 56 | హైదరాబాద్, డిసెంబరు 16 గురువారం 2021 | 8 పేజీలు | వెల : 5.00


## కార్పొరేషన్లకు ఛైర్మన్లు నియామకం

హైదరాబాద్: గత కొంత కాలంగా పదవుల కోసం ఎదురు చూసిన నాయకులకు కార్పొరేషన్ పదవులు దక్కాయి. ముఖ్యమంత్రి కేసీఆర్ పలుకార్పొరేషన్లకు ఛైర్మన్లను నియమించారు. సీఎం ఆదేశాల మేరకు ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా తెలంగాణ స్టేట్ మినరల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ఛైర్మన్ గా మన్నెక్రిశాంక్ నియమితులయ్యారు. అలాగే తెలంగాణ స్టేట్ మెడికల్ సర్వీసెస్ , ఇన్ ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ గా డా. ఎర్రోళ్ల శ్రీనివాస్ నియమితులయ్యారు. కాగా తెలంగాణ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ పదవికి వేద సాయిచందర్ నియమితులయ్యారు.

## 19 నుంచి జిల్లాల పర్యటనకు కేసీఆర్



హైదరాబాద్: సీఎం కేసీఆర్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈనెల 19 నుంచి జిల్లాల పర్యటనకు వెళ్లాలని సీఎం కేసీఆర్ నిర్ణయించారు. 19న వనపర్తి, 20న జనగామ జిల్లాల్లో కేసీఆర్ పర్యటిస్తారు. కలెక్టర్ కార్యాలయాలను కేసీఆర్ ప్రారంభించనున్నారు. అనంతరం వరుసగా జిల్లాలను కేసీఆర్ చుట్టి రానున్నారు.

## ఆందోళన వద్దు..

# ఒమిక్రాన్ వల్ల ప్రాణభయం లేదు

## వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు



హైదరాబాద్ : రాష్ట్రంలో రెండు ఒమిక్రాన్ పాజిటివ్ కేసులు నమోదైన నేపథ్యంలో వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు స్పందించారు. ఒమిక్రాన్ వేరియంట్ వల్ల ప్రాణభయం లేదని, ప్రజలు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి చెప్పారు. ప్రతి ఒక్కరూ మాస్కు ధరించి, జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అందరూ వ్యాక్సిన్ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఒమిక్రాన్ వేరియంట్ వ్యాప్తి నేపథ్యంలో కరోనా టెస్టుల సంఖ్య పెంచుతున్నామని పేర్కొన్నారు. వంద శాతం వ్యాక్సినేషన్‌కు చర్యలు చేపట్టామని, ఇప్పటి వరకు ఫస్ట్ డోస్ వ్యాక్సినేషన్ 98 శాతం పూర్తైందని తెలిపారు. రెండో డోసుల వ్యాక్సినేషన్ 64 శాతం పూర్తైందన్నారు. బూస్టర్ డోస్ కోసం కేంద్రాన్ని కోరామని మంత్రి స్పష్టం చేశారు. ఒమిక్రాన్‌ను ఎదుర్కొనేందుకు ముందస్తుగా 21 లక్షల ఐసోలేషన్ కిట్లు సిద్ధం చేశామని పేర్కొన్నారు. తెలంగాణలో 25,390 పడకలకు ఆక్సిజన్ సౌకర్యం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అలాగే అన్ని ఆస్పత్రుల్లో బెడ్స్‌ను ఆక్సిజన్ బెడ్స్‌గా మార్చినట్లు మంత్రి హరీశ్‌రావు వెల్లడించారు.



## లైఫ్ సైన్సెస్ క్యాపిటల్ ఆఫ్ ఇండియాగా హైదరాబాద్ : మంత్రి కేటీఆర్

హైదరాబాద్ : సంగారెడ్డి జిల్లా పరిధిలోని సుల్తాన్‌పూర్‌లోని వైద్య పరికరాల పార్కులో ఏడు కంపెనీలను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడారు. కరోనా మహమ్మారి సమయంలో హ్యువెల్ లైఫ్ సైన్సెస్ సంస్థ తొలిసారి స్వదేశీ టెస్టింగ్ కిట్‌ను తీసుకువచ్చిందని తెలిపారు. ఆ సమయంలో వారిని ఆహ్వానించి.. ప్రభుత్వ సాయం అందించనున్నట్లు హామీ ఇచ్చామన్నారు. అయితే శిశిర్, రచనలు ఇప్పుడు యువ ఔత్సాహిక పారిశ్రామికవేత్తలుగా మారడం సంతోషకరమన్నారు. భారత్‌లో ఔత్సాహిక పారిశ్రామికవేత్తగా నెట్టుకురావడం అంత ఈజీ అంశం కాదన్నారు. చిన్న విషయాలకు కూడా పెద్ద సవాళ్లను ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. మెడికల్ డివైసెస్ పార్క్ అద్భుతంగా రూపుదిద్దుకుంటోందని మంత్రి కేటీఆర్ కితాబు ఇచ్చారు. ఒకే రోజే ఏడు పరిశ్రమలను ఆవిష్కరిస్తున్నట్లు ఆయన చెప్పారు. 50 కంపెనీలు ఇక్కడ భూమిని తీసుకున్నాయని, వాటిల్లో ఏడు కంపెనీలు ఇప్పటికే ప్రారంభమైనట్లు మంత్రి తెలిపారు. మిగతా వారు కూడా వారిని ఫాలో అవుతారని ఆశిస్తున్నట్లు చెప్పారు. హైదరబాద్ లైఫ్ సైన్సెస్ క్యాపిటల్ ఆఫ్ ఇండియాగా ఎదిగిందని, లైఫ్ సైన్సెస్ రంగంలో హైదరాబాద్ ఇక ముందు కూడా తన స్థానాన్ని సుస్థిరం చేసుకుంటుందని, శిశిర్– రచన లాంటి యువ పారిశ్రామికవేత్తలతో లైఫ్ సైన్సెస్ రంగంలో హైదరాబాద్ మరింత బలోపేతం అవుతుందని మంత్రి కేటీఆర్ ఆశాభావం వ్యక్తం చేశారు.

## జలంధర్‌లో దేశంలోనే అతిపెద్ద క్రీడా విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేస్తాం: కేజ్రీవాల్



జలంధర్: పంజాబ్ రాష్ట్రం జలంధర్‌లో దేశంలోనే అతిపెద్ద క్రీడా విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేస్తామని ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ బుధవారం అన్నారు. పంజాబ్‌లో ఆప్ అధికారంలోకి వస్తే జలంధర్‌లో అంతర్జాతీయ విమానాశ్రయాన్ని నిర్మిస్తామని కేజ్రీవాల్ పేర్కొన్నారు. “మనం పోరాటంలో గెలవాలని, పంజాబ్ సంతోషం కోసం 2022 మార్చిలో ఆప్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావాలని జలంధర్ లో నిర్వహించిన రోడ్‌షోలో సీఎం కేజ్రీవాల్ ప్రజలకు పిలుపునిచ్చారు.

# అగ్రరాజ్యానికి ఝులక్..

## జట్టుగా ముందుకు సాగనున్న రష్యా, చైనా?



అమెరికా: ప్రపంచ రాజకీయ యవనిక కొత్త రూపు సంతరించుకునే ఛాన్స్ ఉంది. అమెరికాకు వ్యతిరేకంగా రష్యా, చైనా జట్టుగా ముందుకు కదిలే సూచనలు కనిపిస్తున్నాయి. దిశగా కదులుతున్నట్లు తెలుస్తోంది. రష్యా అధ్యక్షుడు పుతిన్, చైనా అధినేత జిన్‌పింగ్ వర్చువల్‌గా భేటీ అయ్యారు. ఇరు దేశాల మధ్య ఉన్న సంబంధాల గురించి వీరు చర్చించుకున్నట్లు తెలుస్తోంది. ఇరు దేశాలు చాలా పాత స్నేహితులని జిన్‌పింగ్ వ్యాఖ్యానించారు. తాము తమ ప్రయోజనాలను కాపాడుకోవడానికి ప్రయత్నిస్తున్న సందర్భాల్లో తమ వైపు రష్యా గట్టిగా నిల్చుందని జిన్‌పింగ్ పేర్కొన్నారు. ఇరు దేశాల మధ్య ఉన్న స్నేహితాన్ని కొందరు ముక్కలు చేయడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఇరు దేశాలు కొన్ని రంగాల్లో కలిసి నడవడానికి ప్రణాళికలు రూపొందిస్తామని జిన్‌పింగ్ పేర్కొన్నారు. ఇరు దేశాల మధ్య ఉన్న బంధం భాగస్వామ్యం కంటే ఉన్నతమైనదిగా ఆయన అభివర్ణించారు. ఉక్రెయిన్ విషయంలో అమెరికా, రష్యా మధ్య విభేదాలు తలెత్తిన నేపథ్యంలో జిన్‌పింగ్ వ్యాఖ్యలు అత్యంత ప్రాధాన్యాన్ని సంతరించుకున్నాయి.

## మేడ్చల్ ఐటీఐ కళాశాల తరలింపుపై హైకోర్టు స్టే




హైదరాబాద్: మేడ్చల్ ఐటీఐ కళాశాల తరలింపుపై హైకోర్టు స్టే విధించింది. ఐటీఐ తరలించకుండా చూడాలని సీజే జస్టిస్ సతీష్‌చంద్ర శర్మకు విద్యార్థులు లేఖ రాశారు. ఐటీఐ భూమిని కంపెనీలకు కేటాయించే ప్రయత్నం జరుగుతోందని విద్యార్థులు ఆ లేఖలో పేర్కొన్నారు. విద్యార్థుల లేఖను సుమోటోగా హైకోర్టు సీజే ధర్మాసనం స్వీకరించింది. ఐటీఐ తరలిస్తే పేద, మధ్య తరగతి విద్యార్థులు ఇబ్బంది పడతారని హైకోర్టు పేర్కొంది. 8 వారాల్లో పూర్తి వివరాలు సమర్పించాలని ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది.



## గ్రూప్ కెప్టెన్ వరుణ్ సింగ్ కన్నుమూత

బెంగుళూరు: తమిళనాడు మిలటరీ హెలికాప్టర్ ప్రమాదంలో గాయపడిన కెప్టెన్ వరుణ్ సింగ్ కన్నుమూశారు. బెంగలూరులోని కమాండ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయన బుధవారం తుది శ్వాస విడిచారు. లైఫ్ సపోర్ట్ సిస్టమ్ లో ఉన్న ఆయన ఆరోగ్యం విషమించడంతో మృతి చెందినట్లు వైద్యులు పేర్కొన్నారు. ఆయనకు అత్యంత ఆధునిక వైద్యాన్ని అందిస్తున్నప్పటికీ ప్రయోజనం లేకుండాపోయిందన్నారు. వరుణ్ సింగ్ కోలుకోవాలని దేశ వ్యాప్తంగా ఎంతో మంది ప్రార్ధనలు చేశారు. ఆయన తల్లిదండ్రులు బెంగళూరులోనే ఉండి కుమారుడి కోసం ఎదురు చూశారు. వరుణ్ సింగ్ మృతితో విషాదఛాయలు అలుముకున్నాయి. ఈ నెల8వ తేదీన (మిగతా 2లో..)

## దక్షిణాది రాష్ట్రాల బీజేపీ ఎంపీలతో మోడీ కీలక భేటీ..

### భవిష్యత్ కార్యాచరణపై దిశానిర్దేశం!



ఢిల్లీ: అఖండ భారతం కాషాయం చేయాలని సంకల్పిస్తున్న భారతీయ జనతా పార్టీ.. ఈ దిశగా అడుగులు వేస్తోంది. 2023 సాధారణ ఎన్నికలే లక్ష్యంగా ఇప్పటినుంచే బీజేపీ అధిష్టానం కసరత్తు మొదలు పెట్టింది. ఇందులో భాగంగా దక్షిణాది రాష్ట్రాల బీజేపీ పార్లమెంటు సభ్యులతో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సమావేశమయ్యారు. అయా రాష్ట్రాల్లో పార్టీ బలోపేతం, కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లడం అంశాలపై ఎంపీలకు దిశానిర్దేశం చేశారు ప్రధాని మోడీ. దాదాపు గంటపాటు కొనసాగిన సమావేశంలో పలు కీలక అంశాలు చర్చకు వచ్చినట్లు సమాచారం. ప్రధాని నివాసంలో ఏర్పాటు చేసిన బీజేపీ ఎంపీల భేటీ సందర్భంగా.. ఎంపీ ప్రధాని మోడీ అల్పాహార విందు ఇచ్చారు. ఈ సమావేశానికి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, కేరళ రాష్ట్రాలకు చెందిన పార్లమెంటు సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా తాజా రాజకీయ పరిస్థితులు, ప్రతుత్వ పథకాల అమలు తీరుపై ఎంపీలతో మోడీ చర్చించారు. అయా రాష్ట్రాల్లో ప్రస్తుతం అధికారంలో ఉన్న ప్రతిపక్ష పార్టీల పనితీరుపై ప్రధాని మోడీ ఆరా తీశారు. అయా రాష్ట్రాల్లో పార్టీ బలోపేతం, కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లడం అంశాలపై ఎంపీలకు దిశానిర్దేశం చేశారు మోడీ. ఇదిలావుంటే, పార్లమెంట్ సమావేశాల సమయంలో వివిధ రాష్ట్రాల ఎంపీలకు అల్పాహార విందు ఇస్తూ వస్తున్న ప్రధాని.. బుధవారం దక్షిణాది రాష్ట్రాలకు చెందన పార్లమెంటు సభ్యులతో సమావేశమయ్యారు. మోడీతో సమావేశానికి తెలంగాణ నుంచి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, బండి సంజయ్, ధర్మపురి అరవింద్, సోయం బాపూరావు హాజరయ్యారు. ఇక, ఆంధ్రప్రదేశ్ నుంచి బీజేపీ ఎంపీలు జీవిఎల్ నరసింహారావు, సుజనా చౌదరి, సీఎం రమేష్, టీజీ వెంకటేశ్ సమావేశంలో పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా భారతీయ జనతాపార్టీ బలోపేతం చేసేందుకు అధిష్టానం ప్రణాళికలు రచిస్తోంది. 2023 ఎన్నికలే లక్ష్యంగా పాదువులు కదుపుతోంది బీజేపీ. ఇప్పటికే ఉత్తరాదిన తిరుగులేని శక్తిగా ఎదిగిన పార్టీ.. దక్షిణాదిన కూడా సత్తా చాటాలని భావిస్తోంది. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో బీజేపీ పాగా వేసేందుకు ఎప్పటినుంచో అనుకుంటుంది. ముఖ్యంగా తెలంగాణ, ఏపీలల్లో వలసలు చేరికల ద్వారా పార్టీని బలోపేతం చేసి వచ్చే ఎన్నికల్లో అనుకన్నంతగా ఎంపీ సీట్లను గెలవాలని పార్టీ అధినాయత్వం ఎప్పటి నుంచో భావిస్తోంది. (మిగతా 2లో..)




# తెలుగు రాష్ట్రాల్లో ఎస్సీల ఉప వర్గీకరణ చేయవద్దు

హైదరాబాద్ 15 డిసెంబర్ ప్రజాపాలన ప్రతినిధి: తెలుగు రాష్ట్రాల్లో ఎస్సీల ఉప వర్గీకరణ చేయవద్దని ఢిల్లీలో జాతీయ కాంగ్రెస్ పార్లమెంటరీ ప్రతిపక్ష నాయకుడు మల్లికార్జున ఖర్గే, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ ఇంచార్జ్ మాణిక్యం ఠాగూర్ మరియు జాతీయ ఎస్సీ సెల్ జాతీయ అధ్యక్షుడు బిజెపి లాల్ సింగ్ ఆర్యన్ తదితరులను కలిసినట్లు మాల మహానాడు జాతీయ బృందం తెలిపింది. మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి .చెన్నయ్య ఆధ్వర్యంలో ఢిల్లీలో తెలుగు రాష్ట్రాలలో ఎస్సీలకు వర్గీకరణకు మద్దతు ఇవ్వవద్దని జాతీయ కాంగ్రెస్ పార్లమెంటరీ ప్రతిపక్ష నాయకుడు మల్లికార్జున ఖర్గే తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ టిపిసిసి ఇన్చార్జి మాణిక్యం ఠాగూర్ మరియు బిజెపి పార్టీకి చెందిన జాతీయ ఎస్సీ సెల్ అధ్యక్షులు లాల్ సింగ్ ఆర్య ను కలిసి వినతిపత్రం అందజేశామని తెలిపారు. తెలుగు రాష్ట్రాల్లో ఎస్సీల వర్గీకరణ అనేది ఓటు బ్యాంకు కుట్ర అని కేంద్ర మంత్రులు రాష్ట్రాలకు వచ్చి ఒక వర్గానికి మద్దతు ఇస్తు బహిరంగ ప్రకటనలు చేస్తూ మాల మాదిగల మధ్య చిచ్చు పెడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఇంతవరకు దేశంలో ఉప కులాల వారీగా జనాభా లెక్కల సేకరణ జరగలేదని తెలిపారు. వర్గీకరణను దేశంలో కోట్లాది దళితులు వ్యతిరేకిస్తున్నారని తెలిపారు. ఇది జాతీయ సమస్య అని ఇతర రాష్ట్రాలలో కూడా ఇలాంటి డిమాండ్లు వస్తాయని చివరకు ఇది ఎస్టీలలో కూడా వర్గీకరణ మకు దారి తీస్తుందన్నారు. ఒకవేళ వర్గీకరణ చేసే అధికారం రాష్ట్రాలకు ఇస్తే రాజకీయ పార్టీలు ఓటు బ్యాంకు కుట్రతో అంటరానితనం ఎలాంటి వివక్షతలు అనుభవించని ఇతర కులాలను షెడ్యూల్ కులాల జాబితాలో చేర్చే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తంచేశారు. ఒకవేళ అదే విధంగా క్రిమిలేయర్ పేరుతో కుట్ర పన్ని కొన్ని ఎస్సీ ఉప కులాలను జాబితా నుండి తొలగించవచ్చు నని వాపోయారు. ఇది జరిగితే రాజ్యాంగం ద్వారా మాకు కలిసివచ్చిన ఐక్యత సంఘీభావంతో ప్రతి ఘటన శక్తిని కోల్పోయి రాజ్యాధికారానికి దూరం అవుతామని వీరి ముగ్గురి దృష్టికి తీసుకు వచ్చామని తెలిపారు. ఈ సందర్భంగా మల్లికార్జున ఖర్గే మాట్లాడుతూ ఇది రాజ్యాంగం సుప్రీం కోర్టు తీర్పునకు విరుద్ధమని తాము పార్లమెంట్ సమావేశంలో అడ్డుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు. అదేవిధంగా ఎస్సీ సెల్ బిజెపి జాతీయ అధ్యక్షులు లాల్సింగ్ ఆర్య మాట్లాడుతూ ఇది సాధ్యం కాదని మేము వ్యతిరేకిస్తామని అన్నదమ్ముల్లా కలిసి ఉండాలని తమకు హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా చెన్నయ్య మాట్లాడుతూ ఇవి చెన్నయ్య వర్సెస్ ఏపీ 2004 కేసును మరల పునర్విచారణ చేపట్టి రాష్ట్రాలకు అధికారం ఇవ్వాలని చూస్తోందని ఇదే జరిగితే ప్రస్తుతం పదవి లో ఉన్న పార్టీలు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. బ్లాక్మెయిల్ రాజకీయాలకు భయపడి వర్గీకరణ పై ఎలాంటి నిర్ణయం తీసుకున్నా వచ్చే ఎన్నికల్లో అన్ని పార్టీలకు తగిన బుద్ధి చెబుతామని జాతీయ అధ్యక్షుడు జి చెన్నయ్య తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా శ్రీనివాసు తదితరులు హెచ్చరించారు.



## హైకేర్ హాస్పిటల్ అధ్వర్యంలో ఆర్ వి ఆర్ సిండికేట్ ముగింపు అన్నదాన కార్యక్రమం



మధిర డిసెంబర్ 14 ప్రజాపాలన ప్రతినిధి :మధిర మున్సిపాలిటీ పరిధి మధిర రైల్వే స్టేషన్ రోడ్డులో ఉన్న హైకేర్ హాస్పిటల్ అధ్వర్యంలో ముగింపు ఆర్ వి ఆర్ సిండికేట్అయ్యప్ప స్వామిలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హైకేర్ హాస్పిటల్ డాక్టర్స్ డా.జంగా నవీన్ రెడ్డి,డా.మురళీకృష్ణ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ అయ్యప్ప స్వామిలు మధిరలో గత నలబై ఒక్కరోజు నుంచి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం అభినందనీయం అన్నారు. 41 రోజుల అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు చివరి రోజు అయిన 41వ రోజు అన్నదానం మా హాస్పిటల్ అధ్వర్యంలో నిర్వహించడం మాకు సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో హైకేర్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ జంగా ప్రవీణ్ రెడ్డి,సుధాకర్ రెడ్డి, హాస్పిటల్ సిబ్బంది, అయ్యప్ప స్వామి భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్ వి ఆర్ సిండికేట్ సభ్యులు మాట్లాడుతూ ఈ అన్నదాన కార్యక్రమం మండల పూజకు భాగంగా దాతల సహకారంతో నిర్వహిస్తూ ఈరోజు ముగింపు కార్యక్రమం జరిగిందని ఈ కార్యక్రమంలో ప్రతిరోజు దాతల సహకారంతో అన్నదానం వితరణ చేశామని మాకు దాతల. సహకరించినందుకు మధిర నియోజకవర్గ స్వామి అయ్యప్ప మాల దారులకు ప్టేరు పేరు ధన్యవాదాలు తెలుపుతూ ముందు ముందు స్వామి అయ్యప్ప మాల దారులకు ఎన్నో రకాలుగా సాయి పడతావని అని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో సాయి గోపి భార్గవ్ నవీన్ శ్రీకాంత్ సాంబశివ రెడ్డి శ్రీధర్ జగదీష్ నవీన్ రెడ్డి సతీష్ సాంబశివరావు మాలధారులు సిండికేట్ సభ్యులు పాల్గొన్నారు

## శ్రీ వాసవి ఆర్య వైశ్య కళ్యాణ మండపం లో ఘనంగా నిర్వహించిన పొట్టి శ్రీరాములు 71 వ వర్ధంతి



మధిర డిసెంబర్ 14 ప్రజాపాలన ప్రతినిధి :మధిర మున్సిపాలిటీ పరిధిలోశ్రీ వాసవి ఆర్య వైశ్య కళ్యాణ మండపంలో ఈ రోజున 71 వ వర్ధంతి సందర్భంగా శ్రీ వాసవి ఆర్య వైశ్య కళ్యాణ మండపం లో పొట్టి శ్రీరాములు విగ్రహానికి ఘనంగా పూలమాలలతో సత్కరించారు అలాగే మాజీ ముఖ్యమంత్రి ,ఆర్యవైశ్య ముద్దుబిడ్డ, తమిళనాడు మాజీ గవర్నర్ శ్రీ కొణిజేటి రోశయ్య కి సంతాపం తెలుపుతూ ఫోటో ఎగ్జిబిషన్ కార్యక్రమాన్ని తిలకించారు ఈ కార్యక్రమాన్ని శ్రీ వాసవి కళ్యాణ మండపం గౌరవ అధ్యక్షులు రంగా వెంకటేశ్వర్లు వారి ఆధ్వర్యంలో శ్రీ వాసవి ఆర్య వైశ్య కళ్యాణ మండపం అధ్యక్షుడు కురువెళ్ళ కృష్ణ నిర్వహించారు ఈ కార్యక్రమానికి హాజరైన వారు శ్రీ వాసవి కళ్యాణ మండపం ప్రధాన కార్యదర్శి నాళ్ల శ్రీనివాస రావు, కళ్యాణమండపం ట్రెజరర్ వనమా ఝాన్సీ లక్ష్మి,, ఇరుకుల్ల నరసింహారావు, పుళ్ళకండం చంద్రశేఖర్, మాధవరపు నాగేశ్వరరావు, ఇరుకుల్ల రాధాకృష్ణమూర్తి, మిర్యాల రమణ గుప్త , వనమా సూరి, మధిర పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వనమా కిరణ్ కుమార్, మధిర మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు దాచేపల్లి ముత్యాలరావు, గుండెల ముత్తయ్య, వేములపల్లి ప్రసాదు, పల్లపోతు ప్రసాద్ కుంచం కృష్ణారావు, చెడే కోటేశ్వరరావు మరియు ఆర్య వైశ్య ప్రముఖులు , శ్రీ కుతు%శీ%బా క కృష్ణ ప్రసాదు, బాబులా, అంకురం అంకురం శాస్త్రి పాల్గొన్నారు

## పూర్తి స్థాయి వైద్య సేవలు అందిస్తాం

### టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు మల్రాజ్ శ్రీనివాస రావు



బెల్లంపల్లి: డిసెంబర్ 15 ప్రజా పాలన ప్రతినిధి: గత సంవత్సరం కోవిడ్ కేంద్రంగా మార్చిన బెల్లంపల్లి ఏరియా ఆస్పత్రిలో త్వరలోనే కార్మికులకువారి కుటుంబ సభ్యులకు పూర్తి స్థాయిలో వైద్య సేవలు అందించే ఏర్పాట్లు చేస్తున్నామని బెల్లంపల్లి ఏరియా టీబీజీకేఎస్ ఉపాధ్యక్షులు మల్రాజు శ్రీనివాస రావు అన్నారు.బుధవారం నాడు ఏరియా ఆస్పత్రిని సందర్శించి వార్డులను పునఃప్రారంభించడానికి కావలసిన పనులు నడుస్తున్న విధానాన్ని పరిశీలించారు. అనంతరం ఆస్పత్రి కార్యదర్శి అనుముల సత్యనారాయణ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ద్వారా సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాత పద్ధతిలోనే ఆస్పత్రిలో అన్ని రకాల వైద్య సేవలను అందించే ఏర్పాటు చేస్తున్నామని, ఏరియా ఆసుపత్రి సిబ్బందికి పాత పద్ధతిలో ప్లే డి లు ,హెచ్ డి లు ఇప్పిస్తామని అన్నారు, గైనకాలజిస్టును మరియు ఇతర స్పెషలిస్ట్ డాక్టర్ లను పాత పద్ధతిలో వచ్చే విధంగా చూస్తామన్నారు వార్డులలో కావలసిన అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయిస్తామన్నారు అవసరమైన సిబ్బందిని నియమింప చేయడానికి కృషి చేస్తామని అన్నారు . పారామెడికల్ సిబ్బంది అందరూ పేషెంట్లకు మంచి వైద్య సౌకర్యం అందించడానికి కృషి చేయాలని కోరారు. ఆసుపత్రి సిబ్బందికి టీబీజీకేఎస్ యూనియన్ ఏళ్లవేళలా అందుబాటులో ఉంటుందని తెలిపారు .ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఏరియా ఉపాధ్యక్షులు శ్రీనివాస రావు. శాంతి ఖనిఫిట్ సెక్రెటరీ దాసరి శ్రీనివాస్, కేంద్ర కమిటీ నాయకులు గెల్లి రాజాలింగు, సిరిశెట్టి సత్యనారాయణ, ఆర్గనైజింగ్ సెక్రటరీలు, కానుగంటి కుమారస్వామి, దార స్వరూపరాణి, చేవిటి సుదర్శన్, సోకాల శ్రీనివాస్, అసిస్టెంట్ పిట్ కార్యదర్శి రసరంజని కుమారి, అరుణ సుందరి, సురేషపాల్, జైపాల్, గుమాస తిరుపతి, టి. బి. జి. కే. యస్. కార్యకర్తలు తదితర ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## కల్లూరు గ్రామాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన డీపీఓ



కోరుట్ల, డిసెంబర్ 15 (ప్రజాపాలన ప్రతినిధి): కోరుట్ల మండలంలోనీ కల్లూరు గ్రామాన్ని బుధవారం రోజున డిపిఓ హరికిషన్, డిఎల్పివో శంకర్ సందర్శించారు.అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించి కోడిగుడ్డు పరిమాణాన్ని చూసి తూకం వేయాలని,అలాగే చిన్న పిల్లలకు సంబంధించిన తినుబండారాలు మరియు ఆహార పదార్థాలను సరిగ్గా చూసి పరిశీలించిన తర్వాతే తీసుకోవాలని, లేనట్లయితే సంబంధిత పై అధికారులకు తెలియజేయాలని అంగన్వాడీ కేంద్రం అధ్యాపకురాలనీ కోరారు. అనంతరం ఉన్నత ప్రాథమిక పాఠశాలలో శిధిలావస్థలో ఉన్న ఒక గదిని పరిశీలించి దానికి సంబంధించిన వివరాలను,జడ్పిసిఓ కి తెలియజేయాలన్నారు.పల్లె ప్రకృతి వాన్ని సందర్శించి సంతృప్తిని వ్యక్తం చేస్తూ, అలాగే తగిన సమయంలో నర్సరీ పనిని పూర్తి చేయాలని, అలాగే గ్రామంలో ఉన్నటువంటి ప్రతి ఇంటిలోని చెత్తను వేరు వేరుగా సేకరించాలని,గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరికి వ్యాక్సినేషన్ 100% చేయించాల్సిన బాధ్యత గ్రామపంచాయతీ పైన వుందని అన్నారని గ్రామ సర్పంచ్ వనతడుపుల అంజయ్య తెలిపారు . ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను పరామర్శించిన జడ్పీ చైర్పర్సన్ దావ వసంత



జగిత్యాల, డిసెంబర్ 15 ( ప్రజాపాలన ప్రతినిధి): సోషల్ వెల్ఫేర్ బాలికల హాస్టల్ లో నిన్న జరిగిన ఫుడ్ పాయిజన్ ఐన సందర్భంగా బుధవారం ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను పరామర్శించి, అనంతరం హాస్పిటల్ వార్డులో రోగుల యోగక్షేమాలు జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్పర్సన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సామాన్యులకు సైతం వైద్యం అందుబాటులో ఉండాలని, జగిత్యాల జిల్లా కు మెడికల్ కాలేజ్ ఇవ్వడం జరిగిందని అలాగే 3 కోట్లతో తెలంగాణ డయాగ్నొస్టిక్ సెంటర్ ను కూడా అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని అన్నారు. ప్రైవేట్ హాస్పిటల్ కు వెళ్లకుండా అన్ని సౌకర్యాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి జిల్లాకు మెడికల్ కాలేజీ ను ప్రసాదించిన ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు కు కృతజ్ఞతాభివందనాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ సుందర వరధారాజన్, హాస్పిటల్ సుపరడెంట్ సూదక్షిని దేవి, ఆర్ఎంఓ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్ కెప్టెన్ వరుణ్ సింగ్ కన్నుమూత

(మొదటి పేజీ తరువాయి)

తమిళనాడులో ఆర్మీ హెలికాప్టర్ కూప్పకూలింది. ఈ ప్రమాదంలో 13 మంది మరణించిన సంగతి తెలిసిందే. తాజాగా వరుణ్ సింగ్ మరణంతో ఆ సంఖ్య 14కు చేరింది. సీడీఎస్ జనరల్ బిపిన్ రావత్, ఆయన సతీమణి మధులికతో పాటు 11 మంది మరణించారు. కానీ ఈ దుర్ఘటన నుంచి బయటపడిన ఒకే ఒక్కడు వరుణ్ సింగ్. తీవ్రంగా గాయపడిన ఆయనను చికిత్స కోసం వెల్లింగ్టన్లోని మిలటరీ ఆసుపత్రిలో చేర్పించారు. రెండు రోజుల తర్వాత మెరుగైన వైద్యం కోసం అక్కడ నుంచి బెంగళూరు కమాండో ఆస్పత్రికి తరలించారు. మొత్తం 85 శాతం కాలిన గాయాలు కావడంతో వారం రోజులుగా చికిత్స అందించినా కెప్టెన్ వరుణ్ సింగ్ పరిస్థితిలో ఏ మార్పు రాలేదు. చివరకు ఆయన బుధవారం ఉదయం కన్నుమూశారు. ఇండియన్ ఆర్మీలో విశేష సేలందించిన వరుణ్ సింగ్..ఈ ఏడాది ఆగస్టు 15న శౌర్య చక్ర అవార్డును అందుకున్నారు.

## దక్షిణాది రాష్ట్రాల బీజేపీ ఎంపీలతో మోడీ కీలక భేటీ..

(మొదటి పేజీ తరువాయి)

ఇందులో భాగంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన బీజేపీ ఎంపీలతో ప్రధాని నరేంద్ర మోడీ ఇవాళ భేటీ అయ్యారు. పార్టీ బలోపేతం, భవిష్యత్ కార్యాచరణ సహా మరిన్ని అంశాలపై బీజేపీ సీఎంలతో ప్రధాని మోడీ చర్చించారు. వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు ప్రాంతీయ పార్టీల కూటమిగా ఏర్పడి బీజేపీ సర్కార్కు వ్యతిరేకంగా పోరాడేందుకు సిద్ధమవుతున్న నేపథ్యంలో మోడీతో ఎంపీల భేటీకి ప్రాధాన్యత సంతరించుకుంది.

## అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి: ఖేడ్ శాసన సభ్యులు భూపాల్ రెడ్డి





హైదరాబాద్ 15 డిసెంబర్ ప్రజాపాలన ప్రతినిధి: కన్వెన్షన్ సెంటర్ (సమావేశ మందిరం) మరియు రెండు పడక గదుల ఇల్ల నిర్మాణ పనులను ఆకస్మికంగా తనిఖీ చేసిన నారాయణ్ ఖేడ్ శాసన సభ్యులు.సంగారెడ్డి జిల్లా నారాయణ్ ఖేడ్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధి జుకల్ శివారులో ప్రగతిలో ఉన్న పలు అభివృద్ధి పనులను స్థానిక శాసన సభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి బుధవారం నాడు ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. 795 రెండు పడక గదుల ఇల్ల నిర్మాణం, సమావేశ మందిరం తదితర పనులను తనిఖీ చేశారు. సమావేశ మందిరం పనిలో నాణ్యత లోపాలను ఎత్తి చూపారు. ఫ్లోరింగ్ సక్రమంగా చేయలేదని సంబంధిత కాంట్రాక్టరు చేత సరి చేయించాలని అధికారులకు ఆదేశించారు. రెండు పడక గదుల ఇల్ల నిర్మాణం పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్ లకు ఆదేశించారు. రంగులు వేయడం కరెంట్ ఫిట్టింగ్ లాంటి చిన్న చిన్న పనులు మిగిలిపోయిన వి వాటిని కూడా పూర్తి చేస్తే వెంటనే లబ్దిదారులకు ఇల్లను అప్పగించడం జరిగుతుందని చెప్పారు. ప్రధాన మంత్రి గ్రామీణ సడక్ యోజన పథకం ద్వారా మంజూరైన రోడ్ల నాణ్యతను ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తు, సకాలంలో పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. వీరివెంట ఆందోల్ పంచాయతీ రాజ్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అంజయ్య తాల్క, నారాయణ్ ఖేడ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి.కొండయ్య సంబంధిత కాంట్రాక్టర్లు సిబ్బంది ఉన్నారు.

## దెందుకూరు సొసైటీ అధ్యక్షులు కోట వెంకట కృష్ణ పుట్టినరోజు వేడుకలు



మధిర డిసెంబర్14 ప్రజా పాలన ప్రతినిధి మధిర మండలం దెందుకూరు గ్రామ సొసైటీ చైర్మన్. కోట వెంకట కృష్ణ పుట్టినరోజు సందర్భంగారేపుజరుపుకోబోతున్నా గ్రామ సర్పంచ్ శ్రీమతి కోట విజయశాంతి పుట్టినరోజు సందర్భంగా గ్రామంలో ఉన్న 3 స్కూల్లో ఉన్న విద్యార్థిని విద్యార్థులకు %ఖఎఖ% యూత్ఆధ్వర్యంలో భోజనాలు ఏర్పాటు చేయడం జరిగింది అనంతరం మధిర స్వామి అయ్యప్ప దేవాలయంలో లడక బజారు లో వేసి ఉన్న అయ్యప్ప దేవాలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు అనంతరం ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వామి దేవాలయంలో అన్నదానం చేయటం నా పుట్టినరోజు సందర్భంగా మాల దారులకు అన్నదానం చేయడం స్వామివారి దీవెనలు ఉండాలని వారు కోరారుఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల ఎంపీడీవో విజయభాస్కర్ రెడ్డి గారు గ్రామ వాసి. రిటైర్డ్ టీచర్ చు0చుసత్యనారాయణ గారి దంపతులు పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ లు బో శెట్టి గోపాల రావు షేక్ హుస్సేన్ గ్రామ పెద్దలు అయితం ప్రసాద్ గారు కర్లపూడి అప్పారావు గారు కపిలవాయి కృష్ణ గారు పమిడి కృష్ణ మరియు గ్రామ స్థాయి అధికారులు పంచాయతీ సిబ్బంది %ఖఎఖ%. యూత్ సభ్యులు పాల్గొన్నారు దేవాలయంలో అయ్యప్ప మాల దారులు గురు స్వాములు బత్తుల శ్రీనివాస్ జగన్ మోహన్ రావు వంకాయలపాటి నాగేశ్వరరావు మురళి శ్రీ నివాస్ దేవస్థానం కమిటీ సభ్యులు దేవిశెట్టి రంగా చలవాది శ్రీనివాస్ ధర్మారావు మురళి పాల్గొన్నారు

## ఎమ్మెల్సీ తాతా మధుని కలిసి అభినందనలు నాగుబండి శ్రీనివాసరావు..



పాలేరు డిసెంబర్ 15 ప్రజాపాలన ప్రతినిధి :ఖమ్మం జిల్లా తెలంగాణ భవన్ నందు ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలో ఘన విజయం సాధించిన తాత మధుసూధన్ కు అభినందనలు తెలిపిన. ఖమ్మం.డి.సి.ఎం.ఎస్. డైరెక్టర్ మరియు పైనంపల్లి పిఎసిఎస్ అధ్యక్షులు టిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నాగుబండి శ్రీనివాసరావు. ఈ కార్యక్రమంలో మండల రైతు బంధు సమితి డైరెక్టర్ మారగని పద్మారావు, మాజీ సర్పంచ్ సామేలు,పెడిల్లి సిద్దేశ్వరావు,ఎర్ర కోటి, తదితరులు పాల్గొన్నారు..

## తాతా మధు ని ఘనంగా సన్మానించారు నేలకొండపల్లి పార్టీ అధ్యక్షులు బ్రహ్మయ్య..



పాలేరు డిసెంబర్ 15 ప్రజాపాలన ప్రతినిధి : ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎలక్షన్లలో ఘన విజయం సాధించిన లితాతా మధు కి పూలమాలవేసి ఘనంగా అభినందనలు తెలిపిన టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వున్నం బ్రహ్మయ్య ఈ కార్యక్రమానికిటీఆర్ఎస్ పార్టీ మండల సెక్రెటరీ వెన్నబోయిన శ్రీను, జిల్లా వైస్ చైర్మన్ మరికంటి ధనలక్ష్మి ,%ణజమీా% డైరెక్టర్ ఖమ్మం, నాగుబండి శ్రీనివాసరావు, సొసైటీ చైర్మన్ కోటి సైదిరెడ్డి, సి డి సి చైర్మన్ నెల్లూరి లీలా ప్రసాద్, రైతు సమన్వయ అధ్యక్షుడు శాఖమూరి సతీష్, సర్పంచుల సంఘం అధ్యక్షుడు గండు సతీష్, మాదాసు ఆదాం కార్యకర్తలు పాల్గొన్నారు,

## చింతల నర్సింహారెడ్డి పై దాడి నాకు నా అనుచరులకు సంబంధం లేదు



వేండి వల్లి, డిసెంబర్ 15 (ప్రజాపాలన ప్రతినిధి ) : చింతల నర్సింహారెడ్డి పై దాడి నాకు నా అనుచరులకు ఎలాంటి సంబంధం లేదని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 20వ డివిజన్ కార్పొరేటర్ కొడె పోచయ్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ కొడె పోచయ్య మాట్లాడుతూ వాట్సప్ లో పౌరుష పదాలు వాడుతు, డివిజన్ ప్రజలను అసభ్యకరమైన రాతలతో కించపరిచే విధంగా పోస్ట్ లు పెట్టడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. పార్టీలో ఉంటూ పార్టీకి వెన్నుపోటు చర్యలు సమంజసం కాదన్నారు. బుధవారం బహిరంగంగా చర్చకు రావాలని వాట్సప్ లో సందేశాన్ని పంపించి పైగా వచ్చిన కాలనీవాసులపై విచక్షణారహితంగా దాడులు చేయడం విచారకరమని పోచయ్య ఆవేదన వ్యక్తం చేశారు. 20వ డివిజన్ ప్రతిష్ఠను దెబ్బతీసేందుకు కొంత మంది కుట్రలు చేస్తున్నారని, త్వరలోనే డివిజన్ ప్రజలు వారికి సరైన గుణపాఠం చెబుతారని కొడె పోచయ్య హెచ్చరించారు.

## అక్రమ నిర్మాణాలను తొలగించాలని కలెక్టర్ కు ఫిర్యాదు



బెల్లంపల్లి: డిసెంబర్ 15 ప్రజా పాలన ప్రతినిధి: బెల్లంపల్లి పట్టణం16వ వార్డులోని తిలక్ స్టేడియం ఎదురుగా ఉన్న అక్రమంగా నిర్మించిన నిర్మాణాలను తొలగించాలని కొంతమంది బస్తి ప్రజలు జిల్లా పాలనాదికారికి ఫిర్యాదు చేసారు.జిల్లా పాలనాధికారి ఆదేశాల మేరకు మున్సిపల్ కమీషనర్ జంపాల రజిత బుధవారం తన సిబ్బందితో అక్కడికి చేరుకుని రోడ్డుకు అడ్డంగా ఉన్న అక్రమ కట్టడాన్ని సీజ్ చేసి నడిరోడ్డుపై ఉన్న బోర్వెల్ కు సంబంధించిన కుళాయి కనెక్షన్ లను కూడా తొలగించారు.దీంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది, కొంతమంది కుళాయి కనెక్షన్లు ఉన్నవారు అక్కడికి చేరుకొని కమిషనర్ తో వాగ్వివాదానికి దిగారు కాగా బోర్ వెల్,అక్రమ కట్టడం వల్ల ఇబ్బంది పడుతున్న ప్రజలు తమకు జరుగుతున్న ఇబ్బందులపై కమిషనర్ కు వివరించారు.ప్రజలకు ఇబ్బంది కలిగే సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా ఉన్నతాధికారుల ఆదేశాలను పాటిస్తామని ఆమె తెలిపారు.అక్రమ కట్టడం, రోడ్డుపై వెలసిన బోర్వెల్ వలన కలిగే ఇబ్బందులను స్థానికులకు కమీషనర్ వివరించి రెండు రోజుల్లో సమస్య పరిష్కారిస్తామని తెలుపడంతో వివాదం సద్దుమనిగింది.

## పోల్కంపల్లి లో అయ్యప్పస్వామి మహా పడిపూజ



ఇబ్రహీంపట్నం డిసెంబర్ 15 ప్రజా పాలనప్రతినిధి :ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని పోల్కంపల్లి గ్రామానికి చెందిన మొగిలి గణేష్ అయ్యప్ప స్వామిఆద్వర్యంలో 18వ మహా పడిపూజ బుధవారం గురుస్వామి చంద్రమోహన్ నాయర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు పాల్గొని అయ్యప్ప స్వామికి పూజలు నిర్వహించారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమైన అయ్యప్పస్వామి మహాపడిపూజ శరణుఘోషతో అత్యంత కనుల పండుగగా కొనసాగింది. అరటి బెరడుతో నిర్మించిన మూడు గోపుర ఆలయాల్లో వినాయకుడు, అయ్యప్పస్వామి, లక్ష్మీ అమ్మవార్లు కొలువు తిరగా ఆయా దేవతా మూర్తులకు ఘనంగా మహాభిషేకం నిర్వహించారు. పడిపూజకు మండల కేంద్రంతో పాటు పరిసరప్రాంతాలైన ,దండుమైలారం, రాయపోల్, ముకునూర్, తల్లగూడెం, చిత్తాపూర్, నాగంపల్లి, లింగపల్లితో పాటు వివిధ గ్రామాలకు చెందిన అయ్యప్ప మాల దీక్ష స్వాములు పాల్గొన్నారు. గురు స్వామి మొగిలి గణేష్ కుటుంబ సభ్యులతో పాటు పోల్కంపల్లి మాలధారణ స్వాములు, భక్తులు, పడిపూజకు సుమారు 1500 మంది హాజరయ్యారు.అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పోల్కంపల్లి ఉపసర్పంచ్ కొమ్మిడి జంగా రెడ్డి, ఎస్సీమోర్చా రాష్ట్ర నాయకులు కొప్పు భాష, ముత్యాల భాస్కర్, నాయని సత్యనారాయణ, దండెం శ్రీశైలం, పొట్టి శ్రీరాములు, బొడ్డు బుచ్చిరెడ్డి గ్రామస్తులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఏబీవీపీ ఆధ్వర్యంలో నూతన కళాశాల కమిటీ



ఇబ్రహీంపట్నం డిసెంబర్ ఐదో తేదీ 15 ప్రజాపాలన ప్రతినిధి.అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ వీరపట్నం నగరంలో ఈరోజు శ్రీ వివేకానంద జూనియర్ కళాశాలలో నూతన కమిటీలు నియమించడం జరిగింది..

కళాశాల అధ్యక్షుడిగా భార్గవ్,కార్యదర్శిగా నాగరాజు,మహిళా కన్వీనర్గా పూజిత,ఉపాధ్యక్షులు మమత, వినయ్,అరుణ్,గౌతమి,సంయుక్త కార్యదర్శులు శరత్ కుమార్,దినేష్ కార్తీక్,శిరీష,సౌమ్య నియమించినట్లు తెలియజేశారులిఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వంగ.సంజీవ రెడ్డి మాట్లాడుతూలి ఏబీవీపీ 1949 జూలై 9న స్థాపించబడి నేడు దేశంలో అతిపెద్ద ఆర్గనైజేషన్ గా ఉన్నది దేశంలో జమ్ము కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు గుజరాత్ నుండి ఇటానగర్ వరకు అన్ని కళాశాలల క్యాంపస్లో ఏబీవీపీ యాక్టివిటీస్ ని విస్తరింపజేసి స్టూడెంట్ సమస్యలు అనగా స్కాలర్షిప్,ఫీజు రియంబర్స్మెంట్, కళాశాల,హాస్టల్ సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తుందన్నారు.అదే విధంగా దేశంలో దేశభక్తి కలిగి ఉండే ఏకైక సంస్థ ఏబీవీపీ. జాతీయత మా ఊపిరి దేశభక్తి మా ప్రాణం అనే కాన్సెప్టుతో భగభగమండే కాగడాను చేతపట్టుకుని దేశంపై ఉగ్రవాదులు, నక్సలైట్లు,కన్నెత్తి చూసిన దేశద్రోహ చర్యలకు పాల్పడిన ఏబీవీపీ వెనువెంటనే ఖండిస్తుం,విద్యార్థుల్లో దేశభక్తి పెంపొందిస్తుంది అన్నారు. కరోనా సమయంలో కూడా ఏబీవీపీ లిపల్లె పల్లెకు పోదాం ప్రజా సేవ చేద్దాంలి అనే కాన్సెప్టుతో పేద విద్యార్థులకు, పేద ప్రజలకు నిత్యావసర సరుకుల సామాగ్రి అందించడం అందించడం జరిగిందన్నారు.కావున విద్యార్థులు మనం నేషన్ ఫస్ట్ ఫిలాసఫీ తో పనిచేస్తున్న ఏబీవీపీ సంస్థ జాతీయ పునర్నిర్మాణంలో భాగస్వాములు అవ్వాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా కళాశాల విద్యార్థులు తమ తమ చదువులను కొనసాగిస్తూ సమాజం పట్ల అవగాహన ఉంది,చదువులు పూర్తి చేసుకున్నాక సమాజంలో నివసిస్తున్న ప్రజల పట్ల సేవా గుణాన్ని పెంపొందించుకుని ఈ సమాజంలో మంచి పౌరులుగా నివసిస్తూ,అనేక రంగాల్లో రాణిస్తుందని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విభాగ్ టెక్నీకల్ సెల్ కన్వీనర్ శశిధర్ రెడ్డి, %ంటఎ% కన్వీనర్ సందీప్,సంతోష్,వినయ్, నవీన్,రామకృష్ణ రెడ్డి, మధు తదితరులు పాల్గొన్నారు.

## చేతి వృత్తులకు పూర్వ వైభవాన్ని తీసుకొచ్చేందుకు కృషి: మంత్రి వి.శ్రీనివాస్ గౌడ్

శేరిలింగంపల్లి, ప్రజాపాలన ప్రతినిధి : రాష్ట్ర ఆబ్కారీ, క్రీడా, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ హైదరాబాద్ లోని మాదాపూర్ – శిల్పారామంలో 27 వ ఆల్ ఇండియా క్రాఫ్ట్ మేళ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం శిల్పారామం ఆధ్వర్యంలో ఆలిండియా క్రాఫ్ట్ మేళ ను ఎంతో ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సంవత్సరం నిర్వహిస్తున్న క్రాఫ్ట్ మేళాలో 500 పైగా వివిధ రకాలైన క్రాఫ్ట్ స్టాల్స్ ను దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన కళాకారులు, స్టాల్స్ నిర్వాహకులు, జాతీయ స్థాయిలో ప్రసిద్ధ కళాకారులు సంత్ కబీర్, శిల్ప గురువ్ ల తో పాటు 200 మంది కళా నైపుణ్యం ఉన్న కళాకారులు, శిల్పకళావేదికలో ఉన్న కళాకారులు సమిష్టిగా ఎన్నో కళాకృతులను తయారు చేసి విక్రయాలు చేస్తున్నారన్నారు. ఈ క్రాఫ్ట్ మేళను నేటి నుంచి డిసెంబర్ 31 వరకు ( 15.12. 2021 నుండి 31.12.2021) నిర్వహిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఈ క్రాఫ్ట్ మేళా లో హస్తకళలు, చెక్క బొమ్మలు, జౌళి సంచులు, బొంగు తో తయారు చేసిన ఉత్పత్తులు, నారతో చేసిన ఉత్పత్తులు ప్రతి ఒక్కరికి అందుబాటు సాధారణ ధరలలో అందుబాటులో ఉంటాయన్నారు. ఈ సందర్భంగా క్రాఫ్ట్ మేళా లో ఏర్పాటు చేసిన స్టాల్స్ ను పరిశీలించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు నేతృత్వంలో చేతి వృత్తులకు పూర్వ వైభవాన్ని తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నారన్నారు. అందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో శిల్పారామం లను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేనేత హస్త కళాకారులను అన్ని రకాలుగా ప్రోత్సహిస్తున్నామన్నారు. వారు తయారు చేసిన ఉత్పత్తులను అమ్ముకోవడానికి మరిన్ని మేళాలు వివిధ ప్రాంతాలలో నిర్వహించుకునేలా ప్రోత్సహిస్తున్నామన్నారు. అనంతరం క్రాఫ్ట్ మేళా సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలను మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్ తిలకించారు. ఈ క్రాఫ్ట్ మేళా కు వచ్చే సందర్శకుల కోసం ప్రతి రోజు సాంస్కృతిక కార్యక్రమాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని శిల్పారామం అధికారులను ఆదేశించారు . ఈ కార్యక్రమంలో శిల్పారామం స్పెషల్ ఆఫీసర్ కిషన్ రావు, జాతీయ చేనేత , జౌళి శాఖల అధికారులు అరుణ్ కుమార్, నర్సింహులు, జనరల్ మేనేజర్ అంజయ్య , శిల్పారామం సిబ్బంది, కళాకారులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో చనిపోయిన కానిస్టేబుల్ కుటుంబానికి చేయూత

కాగజ్ నగర్ డిసెంబర్ 15 ప్రజా పాలన ప్రతినిధి :కాగజ్ నగర్ మండలం బట్ పల్లి గ్రామానికి చెందిన సిహెచ్. శ్రీనివాస్ 1995 బ్యాచ్, ఏ ఆర్ హెచ్ సి:238 కొమురం భీం జిల్లా ఆసిఫాబాద్ హెడ్ క్వార్టర్స్ నందు



విధులు నిర్వహిస్తూ గత ఆగష్టు నెలలో అనారోగ్యం తో చనిపోవడం జరిగింది. %ఎష్ట్ర%. శ్రీనివాస్ కుటుంబానికి , కార్పస్ ఫండ్, విడో ఫండ్ కు సంబంధించిన 60,000(50,000ం10,000) అరవై వేలు, యాభైయి వేలు,పది వేలు, రూపాయల విలువైన చెక్కులను స్థానిక కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయం నందు జిల్లా ఎస్పీ అడ్మిన్ %.ఎ.ా% సుధీంద్ర వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. వారికి ప్రభుత్వం నుండి అందవలసిన బెనిఫిట్ లను అందిస్తామన్నారు. కారుణ్య నియామకం కింద వారి కుటుంబ సభ్యులలో ఒకరికి తొందరగా ఉద్యోగంలో నియామకం అయ్యేలా చూస్తామన్నారు. వారి కుటుంబానికి అన్ని విధాలుగా పోలీసు శాఖ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్.పి. గారితో పాటుగా %దీ% సూపరింటెండెంట్ రాజా ప్రసాదరావు మరియు జిల్లా పోలీసు సంఘం ప్రెసిడెంటు విజయ శంకర్ రెడ్డి లు పాల్గొన్నారు.

## జిల్లా ఇన్చార్జి డీపీఆర్ఓ గా కృష్ణమూర్తి



కాగజ్ నగర్ డిసెంబర్ 15 ప్రజా పాలన ప్రతినిధి: జిల్లా ఇన్చార్జి డీపీఆర్ఓ గా కృష్ణమూర్తి మంగళవారం బాధ్యతలు తీసుకున్నారు గతంలో ఇంచార్జి డిపిఆర్ఓ గా ఉన్న తిరుమల బదిలీ అయిన తర్వాత మంచిర్యాల డిపిఆర్ఓ సంపత్ అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. తాజాగా మంచిర్యాల లో పనిచేస్తున్న కృష్ణమూర్తి కి ఆసిఫాబాద్ డిపిఆర్ఓ గా బాధ్యతలు ఇస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో ప్రస్తుతం ఇన్చార్జిగా ఉన్న సంపత్ నుండి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు ఆయనను అభినందించారు.

## జర్నలిస్ట్ అక్రిడేషన్ కార్డుల వ్యాలీడిటీ పొడిగింపు

హైదరాబాద్(ప్రజాపాలన ప్రతినిధి) :జర్నలిస్టులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న జర్నలిస్ట్ అక్రిడేషన్ కార్డుల వ్యాలీడిటీని మార్చ్ 31 2022 వరకు తెలంగాణ ప్రభుత్వం పొడిగించింది.ప్రస్తుతం ఉన్న కార్డుల వ్యాలీడిటీ డిసెంబర్ 31 వ తేదీన గడువు ముగుస్తుండగా రాష్ట్ర సమాచార మంత్రిత్వశాఖ కమీషనర్ అరవింద్ కుమార్ కార్డుల వ్యాలీడిటీ పొడిగిస్తూ ఉత్తర్వులు జారీచేశారు.

## కొణిజేటి రోశయ్య జ్ఞాపకార్థంగా అన్నదానం



కాగజ్ నగర్ డిసెంబర్ 15 ప్రజా పాలన ప్రతినిధి : :కాగజ్ నగర్ పట్టణంలోని ప్రయాణ ప్రాంగణం ఎదురుగా ఎమ్మెల్యే కోనేరు కోనప్ప గారు నిర్వహిస్తున్న కోనేరు కోనప్ప గారి నిత్య అన్నదాన సత్రం లో ఈ రోజు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ శ్రీ కొణిజేటి రోశయ్య గారి జ్ఞాపకార్థంగా కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా రైస్ మిల్ అసోసియేషన్ మరియు కాగజ్ నగర్ పట్టణ ఆర్యవైశ్య సంఘం వారి ఆధ్వర్యంలో నేటి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా అన్న ప్రసాదం స్వీకరించడానికి విచ్చేసిన అతిథులకు వారే స్వయంగా భోజనం వడ్డించారు

## ఎస్ ఐ కవితను కలిసిన ముస్లీమ్ మైనారిటీ జనరల్ సెక్రెటరీ




బోనకల్,డిసెంబర్15 ప్రజా పాలన ప్రతినిధి:బోనకల్ మండల స్టేషన్ కు నూతనంగా తొలి మహిళ ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన ఎస్ ఐ కవితని బోనకల్ మండల ముస్లీమ్ మైనారిటీ జనరల్ సెక్రటరీ షేక్ పాషా మర్యాదపూర్వకంగా కలిసి,మొదటి మహిళా ఎస్ఐగా రావటం చాల అభినందనియమని,పరిపాలన వ్యవస్థ లో తనదైన మార్క్ చూపిస్తూ ప్రజలకు చేరువుతుండడం ముఖ్యంగా సీసీ కెమెరాల నిఘా విభాగాన్ని ఏర్పాటు చేయడం కోసం చేస్తున్న కృషి మరియు మండల పరిధిలోని తాత్కాలిక రోడ్డు మరమత్తులు లాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు.

## ముష్టికుంట్ల గ్రామపంచాయతీ నర్సరీని పరిశీలించిన ఎంపీడీవో



బోనకల్ డిసెంబర్ 15 ప్రజా పాలన ప్రతినిధి: మండల పరిధిలోని ముష్టికుంట్ల గ్రామ నర్సరీని మండల ఎంపీడీవో శ్రీదేవి పరిశీలించడం జరిగింది. గ్రామపంచాయతీ నర్సరీలో బ్యాగ్ ఫిల్లింగ్ పనిని పరిశీలించి వారికి తగు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. అనంతరం ఉపాధిహామీ నందు జరుగు పనులను సందర్శించి పనియందు కూలీలను పెంచాలని గ్రామ పంచాయతీకీ తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి మరియు పంచాయతీ వర్కర్స్ పాల్గొన్నారు.


మాస్టర్ కీ TV
(అంబేడ్కర్ TV)

జై భీం,
మీరు నాయకుడిగా ఎదగాలని అనుకుంటున్నారా...?
మీరనుకున్న వార్తలు రావాలని కోరుకుంటున్నారా...?
పెట్టుబడి లేకుండా ఆదాయం పొందాలని అనుకుంటున్నారా...?
మీరూ మీ అసెంబ్లీ నియోజకవర్గం లో
టీవీ ఛానల్ ఓనర్ గా కావాలని అనుకుంటున్నారా...?

అయితే రండి, కదలి రండీ

బహుజనాభివృద్దే.. దేశాభివృద్ధి అని నిరూపిద్దాం

1. ఈ దేశంలో ఉన్న ఫోర్త్ ఎస్టేట్ (మీడియా రంగం) బహుజనుల సమస్యల మీద ప్రచారం చేయడం లేదని మీ అందరికీ తెలుసు. దేశంలోనే మొట్ట మొదటిసారిగా విలేఖరులకు సామాజిక కార్యకర్తలకు, అంబేడ్కర్, పూలే సంఘం నాయకులకు, కనీసం 100 మంది తెలిసిన గ్రూపునాయకులకు టీవీ ఛానల్ ప్రతినిధిగా / యజమానిగా అవకాశం ఇవ్వబడును.
2. జీవిత కాలంలో ఆయా అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రతినిధిగా / యజమానిగా నియమించబడును.
3. ఆయా ప్రతినిధికి ప్రకటనల ఆదాయం (Advertising Revenue)లో ప్రకటనలపై 40% ఆదాయం ఇవ్వబడును.
4. వార్తలను స్వేచ్ఛాయతంగా ప్రసారం (Telecast) చేసే వీలు కల్పించబడును.

సంప్రదించండి

Tel No: 9849031420 ,9440918143, 94409 18371, 94400 53858, 93473 50692,8008840506, 9440077239, 7798832998, 76600 27678,

Office: Ambedkar TV Channel, 3rd Floor, Dault Plaza, Main Road, Besides Bata Showroom, Lakdi ka pool, Hyderabad - 500004

E- mail : ambedkartvchannel2018@gmail.com www.ambedkartv.org

ప్రజాపాలన

సంపాదకీయం

గురువారం 16, డిసెంబరు 2021

# ఉండటం, ఊడటం... ఒక జూమ్‌కాల్ దూరం!

ఆంగ్ల నవలా రచయిత చార్లెస్ డికెన్స్ 1843లో క్రిస్మస్ పర్వదినం నేపథ్యంలో 'క్రిస్మస్ కరోల్' నవల రాశాడు. అది ఎంగెల్స్ 'ఇంగ్లండులో కార్మికుల స్థితిగతులు' పుస్తకం రాస్తున్న సమయం కూడా. లండన్, మాంచెస్టర్ మహానగరాల్లో దారిద్ర్యంలో మగ్గిపోతున్న శ్రామిక జనాలు, బాల కార్మికుల వాస్తవ జీవిత నేపథ్యమే ఆ రచనల పునాది. క్రిస్మస్ పర్వదినం నేపథ్యంలో, ఆర్థిక వ్యవస్థ దొంతరలలో అట్టడుగున మనుగడకోసం కొట్టుమిట్టాడుతున్న జన జీవిత చిత్రణద్వారా పాఠకుల హృదయాలను ద్రవింపజేసి, దయాగుణం వైపు మళ్లించే లక్ష్యంతోనే చార్లెస్ డికెన్స్ క్రిస్మస్ కరోల్‌ను రాశాడని విమర్శకులు అంటారు. 178సంవత్సరాల తర్వాత అమెరికాలో తనఖా ఋణాల వ్యాపార సంస్థ 'బెటర్' తన ఉద్యోగులలో 15శాతం (900) మందిని తొలగించాలని నిర్ణయించుకుంది. క్రిస్మస్ సెలవులు ప్రారంభం కానున్న వేళ, 2021 డిసెంబర్ 1న 900 మందికి ఏకకాలంలో ఉద్వాసన పలుకుతున్నట్లు ప్రకటించింది. వారికి ఆ విషయం తెలపడానికి బెటర్ సంస్థ యాజమాన్యం ఎంచుకున్న మార్గం మూడు నిమిషాల జూమ్ సమావేశం. ఆ సంస్థ ఎంచుకున్న పద్ధతి, సమయం విషయంలో విమర్శలు వెల్లువెత్తాయి. బందాలకి గుండెలో తీసుకున్న కఠిన నిర్ణయం అంటూ పలువురు విమర్శించారు. ఉద్యోగుల్ని తొలగించడానికి ఆ సంస్థ చూపిన కారణాలు కూడా మామూలుగా అందరూ చెప్పేవే: మార్కెట్లో పోటీపడగలిగే సామర్థ్యం పెంపొందించుకోవడం, ఉద్యోగుల అనుత్పాదకత, అస మర్థత... ఇవే వాళ్ళు చూపిన కారణాలు. తక్కువమంది ఉద్యోగులతో, మరింత సమర్థంగా, అధిక ఉత్పాదకంగా పనిచేసే సంస్థను నిర్మిస్తామని వాళ్ళు చెప్పారు. అంతటితో ఆగకుండా, తీసేసిన ఉద్యోగులలో కొందరు పని చేయకుండానే కంపెనీ నుంచి అక్రమంగా జీతాలు పొందుతున్న 'దొంగల' లాగా వ్యవహరించారని నిందించారు. ఉద్యోగులను తొలగించడంలో నిర్లక్ష్యంగా జూమ్ వేదికను ఎంచుకోవడం, ఉద్వాసన పలికిన తీరులో కనీస మర్యాదలను సైతం పాటించని దురుసుతనం, క్రిస్మస్ పర్వదినం సమీపిస్తున్న సందర్భంలో జాలిలేకుండా వ్యవహరించడం వంటి కారణాలతో ఈ సంఘటన విస్తృతంగా వార్తలకెక్కింది. అయితే, ఉద్యోగుల ఉద్వాసన ఘట్టాలలో ఇది మొదటిది కాదు. చాలా కాలంగా ఇలాంటివి ప్రపంచవ్యాప్తంగా పెద్దఎత్తున కొనసాగుతూనే ఉన్నాయి. కరోనా ఉత్పాతంతో పాటు వేర్వేరు సంక్షోభాలు కలగలిసిన 'బహుళ సంక్షోభ' సన్నివేశం, ఉద్యోగులు, కార్మికులపై ఉద్వాసనల రూపంలో కొనసాగుతున్న దాడికి మరింత ఊతమిచ్చింది. ఇలాంటి ఘటనలు చాలా సందర్భాలలో వార్తల పతాకశీర్షికలుగా వెలుగులోకి రావు, వచ్చిన కాసిన్ని సందర్భాలలోనూ అవి అనతికాలంలోనే మరుగునపడి మాసిపోతాయి. న్యూయార్క్ టైమ్స్ పత్రిక విలేఖరి, రచయిత లూయీ ఉచిటెల్ 2007లో 'ది డిస్పోజబుల్ అమెరికన్' అనే పుస్తకంలో అమెరికా సమాజంలో ఇలాంటి సామూహిక ఉద్వాసనల క్రమాన్ని చక్కగా వివరించాడు. ఈ పరిణామం ఇటీవలిదేనని, అది 1970ల చివరలోనే మొదలైందని ఆయన చెబుతాడు. "అమెరికా ప్రజల జీవితంలో ఉద్యోగులను సామూహికంగా తొలగించే ఆధునిక ఉద్వాసనల క్రమం ప్రారంభమై ఇరవై సంవత్సరాలు గడచిపోయాయి. అంతకుముందు కంపెనీలు పెద్దగా ఉద్వాసనలకు (లేఆఫ్ లకు) పాల్పడేవి కావు. 1990ల నాటికి ఈ పరిణామాలకు మనం లోబడిపోయాం. లోబడిపోవడం అంటే మనం ఓటమిని అంగీకరించడం, మరో ప్రత్యామ్నాయ మార్గమేమీ లేదని ఒప్పుకోవడం. ఆ ఉద్వాసనలు అలాగే ఉంటాయనీ, కొనసాగుతాయని అనుకోవడం. ఇప్పుడు వాటిని మనం అనివార్యమైన దురదృష్టకర పరిణామంగా భావించి సమర్థిస్తున్నామ"ని ఉచిటెల్ రాశాడు. ప్రపంచీకరణ అని మనం పిలిచే క్రమమూ, ఉద్వాసనలు సామూహిక స్థాయిని సంతరించుకోవడమూ, ప్రత్యామ్నాయం లేని ఘటనలుగా వాటిని పరిగణించడమూ ఇవన్నీ ఏకకాలంలో జరగడం యాదృచ్ఛికమైన విషయం కాదు. ఉత్పత్తి, శ్రమశక్తి కారు చవకగా లభించే దేశాలకు, ప్రాంతాలకు పరిశ్రమలను తరలించే చర్యలకు ఊపునందించిన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలతో సన్నిహితంగా ముడిపడిన పరిణామం ఇది. ఈ దాడిలో కార్మిక సంఘాలు క్రమంగా బలహీనపడిపోయాయి. కార్మికులను, ఉద్యోగులను నియమించి, ఎప్పుడు కావాలనుకుంటే అప్పుడు తొలగించే పూర్తి స్వేచ్ఛ యాజమాన్యానికి ఇవ్వడం అన్నదే ప్రభుత్వాలకు అంతిమ ఆదర్శంగా మారిపోయింది. సామూహిక ఉద్వాసన చర్యలు అనివార్యమైన, ప్రత్యామ్నాయం లేని దురదృష్టకర పరిణామంగా సమర్థిస్తున్నప్పటికీ, వాటి పర్యవసానాలు మాత్రం భిన్నమైన కోణం నుంచే చూసేవారున్నారు. హార్వర్డ్ బిజినెస్ రివ్యూ పత్రిక 2018లో ఒక సవివరమైన వ్యాసాన్ని ప్రచురించింది: "ఉద్యోగాలలో కోత, ఉద్యోగులను తగ్గించడం అనే చర్యలు అరుదుగా మాత్రమే అనుకున్న లక్ష్యాలను సాధించుతాయని పరిశోధనలు తెలియజేస్తున్నాయి. కేవలం స్వల్పకాలిక లక్ష్యాల కోసమే తరచుగా ఇలాంటి చర్యలను చేపడతారు. అయితే, ఖర్చులు తగ్గించడం మూలంగా వచ్చే లాభాల కంటే ఈ చర్యలతో మూటగట్టుకునే అపకీర్తి నష్టమే ఎక్కువ. పరిజ్ఞానం సంపాదించిన ఉద్యోగులు సంస్థకు దూరమైపోతారు, ఉద్యోగులతో సంబంధాలు బలహీన పడతాయి, అభద్రతతో ఉన్న ఉద్యోగులు సంస్థను వదిలివెళ్ళిపోతారు, సృజనాత్మకత తగ్గిపోతుంది. ఫలితంగా స్వల్పకాలికంగా మాత్రమే ప్రయోజనాలిచ్చే ఉద్వాసనలు దీర్ఘకాలంలో లాభాలను దెబ్బతీస్తా"యని ఆ వ్యాసం పేర్కొంది. ఇంకా ఉద్యోగులని తొలగించే చర్యలలో రెండు రకాలైన పొరపాట్లు దొర్లుతాయని, మొదటిది 'అపకీర్తి పాలుజేసే ఉద్వాసనలు' కాగా, 'పొరపాటు కారణాలతో ఉద్వాసనలకు పూనుకోవడం' రెండవ కోవలోకి వస్తాయని హార్వర్డ్ బిజినెస్ రివ్యూ పరిశోధకులు పేర్కొన్నారు. అయితే సమస్య, హృదయం లేని కర్కశత్వం కాదు, దురహంకార మిడిసిపాటు దుశ్చర్యగా కనిపించడం కూడా కాదు. అజ్ఞానమో, తెలుసుకోలేని తెలివిమాలినతనమో సమస్యకు కారణం కాదు. తెలివైన ప్రతిభావంతులే యాజమాన్య నిర్వహణా బాధ్యతల్లో ఉన్నప్పటికీ, హ్రస్వదృష్టి నిండిన పొరపాట్లకు మూలాలు వేరే ఉన్నాయి. దీనిని స్పష్టంగా అర్థం చేసుకోవాలంటే, మొదట ప్రస్తావించిన పుస్తకంలో ఎంగెల్స్ ఉపయోగించిన పదబంధం 'రిజర్వు శ్రామికుల సైన్యం' గురించి చెప్పుకోవాలి. ఆ తర్వాత మార్క్స్ దీనికి సిద్ధాంతరూపం ఇచ్చాడు. పెట్టుబడిదారీ వ్యవస్థ నిర్వహణలో దీని పాత్ర కీలకమైనదని మార్క్స్ అంటాడు. వికాస దశ, ఇంకా స్తబ్దత, అధికోత్పత్తి సంక్షోభం మొదలైన వేర్వేరు దశలలో కార్మికుల జీతాలు పెరగకుండా ఉంచడానికి, ఇంకా కుదించి తగ్గించడానికీ ఈ రిజర్వు శ్రామికుల సైన్యం సాధనంగా ఉపయోగపడుతుంది. ప్రపంచీకరణ నేపథ్యంలో దీనిని ప్రపంచ స్థాయిలో పరిశీలించాల్సి ఉంటుంది. అనేక పరిమితులతో కూడినదే అయినా అంతర్జాతీయ శ్రామిక సంస్థ అందించిన వివరాల మీద ఆధారపడి, మంత్లీ రివ్యూ పత్రిక 2011లో ఒక విశ్లేషణను ప్రచురించింది. దాని ప్రకారం నిరుద్యోగులు, అసంఘటిత కార్మికులు, ఇంకా పనిచేసే వయసు (25-%--%54 సంవత్సరాలు)లో ఉండి ఆర్థిక ఉత్పాదనలో పాల్గొనని జనాభా సంఖ్య అంతటినీ కలిపితే ప్రపంచస్థాయిలో రిజర్వు శ్రామిక సైన్యం సంఖ్య పట్ల మనం ఒక అంచనాకు రావచ్చు. వీరి సంఖ్య 2011 నాటికి 240 కోట్లుగా ఉంది. క్రియాశీల ఉద్యోగులుగా ఉన్న శ్రామిక జనాభా 140 కోట్లతో పోల్చితే ఇది ఎంతో ఎక్కువ (దాదాపు 70 శాతం). సామూహిక ఉద్వాసనలతో ఉద్యోగాలు కోల్పోయే ఉద్యోగులు, శ్రామికులు ఈ రిజర్వు శ్రామిక సైన్యంలోని వివిధ శ్రేణులకు చెందుతారు.

# ప్రశ్నించటమూ మన సంస్కృతే!




దేశ రాజధానిలో చలి దట్టంగా అలముకుంటున్న వేళ ప్రతిపక్షాల్లోను, ఉద్యమాల్లోనూ వేడి తగ్గినట్లు కనిపిస్తోంది. పార్లమెంట్ సమావేశాలు నిస్సారంగా, యాంత్రికంగా సాగుతున్నాయి. ఎటువంటి కార్యాచరణకు పూనుకోవాలో తెలుసుకోలేని అయోమయంలో ప్రతిపక్షాలు ఉన్నాయి. గత సమావేశాల్లో గందరగోళం సృష్టించి ఈ సమావేశాల్లో సస్పెండైన 12మంది విపక్షసభ్యులు రెండు వారాలుగా ప్రతి రోజూ గాంధీ విగ్రహం ముందు నిరసన ప్రదర్శన జరుపుతున్నా పెద్దగా పట్టించుకునేవారు లేరు. ఈ అంశంపై రాజ్యసభ అప్పుడప్పుడూ వాయిదాపడుతున్నా ఉభయసభల్లో బిల్లులు యథాప్రకారం ఆమోదం పొందడం ప్రతిపక్షాల మధ్య చీలికను సూచిస్తోంది. రాజ్యసభలో మంగళవారం కొంతమంది సభ్యులు వెల్‌లోకి వచ్చి సభ్యుల సస్పెన్షన్ రద్దు చేయాలని నినాదాలు చేస్తుంటే తృణమూల్ కాంగ్రెస్ నేత సుఖేందురాయ్ సభా కార్యకలాపాల్లో పాల్గొన్నారు. ఉభయ సభల మీడియా గ్యాలరీలు ఖాళీగా వెలవెలబోతున్నాయి. ప్రధాని కనుసన్నల్లో ప్రారంభమైన సంసద్ టీవీని పెద్దగా చూసేవారు లేరు. మరోవైపు ఢిల్లీ సరిహద్దుల్లో ఏడాదికిపైగా నిరసన ప్రదర్శనలు జరిపిన రైతులు శిబిరాలు తొలగించి ఇళ్లకు వెళ్లిపోవడంతో పోలీసులు కూడా బారికేడ్లను తొలగించి వాహనాల రాకపోకలకు వీలు కల్పించారు. 'గ్రామాలకు గ్రామాలే తొలగించినట్లు కనపడుతున్నాయి..' అని స్థానికుడొకరు వ్యాఖ్యానించారు. ఉన్నట్లుండి పరిస్థితి ఇలా దాదాపు సద్దుమణగడాన్ని తుఫాను ముందు ప్రశాంతతగా అభివర్ణించవచ్చా? చెప్పలేము. ప్రధానమంత్రి మోదీ తానే స్వయంగా ప్రజల ముందుకు వచ్చి సాగుచట్టాలను ఉపసంహరించుకుని, ప్రభుత్వం రైతుల డిమాండ్లను అంగీకరించిన తర్వాతనే రైతులు శాంతించారు. ఈ ఉపసంహరణ విషయం మాత్రమే కాదు, మరే విషయంలోనైనా పార్లమెంట్‌కు ప్రధానమంత్రి వివరించేది ఏమీ లేదని, తామెంత గగ్గోలుపెట్టినా అరణ్యరోదనే అవుతుందని, తమ ప్రశ్నలకు పార్లమెంట్‌లో జవాబులు రావని ప్రతిపక్షాలకు రానురానూ అర్థమవుతోంది. పార్లమెంట్ సాగుతుండగానే మోదీ తన మానాన తాను ఉత్తర ప్రదేశ్‌లో పర్యటనలు జరుపుతూ ప్రజల మనోభావాలను బిజెపి వైపు తిప్పేందుకు ఉధృత ప్రయత్నాలు చేస్తున్నారు. ఎందుకంటే ఆయనకు పార్లమెంట్‌తో పెద్దగా పనిలేదు. పార్లమెంట్‌కు క్రమం తప్పకుండా హాజరు కావాలని, లేకపోతే మళ్లీ సీట్లు ఇవ్వడం కష్టమని తమ పార్టీ ఎంపీలను గత వారం హెచ్చరించిన మోదీ తాను మాత్రం పార్లమెంట్‌కు హాజరు కావడం తన విధ్యుక్త ధర్మంగా భావించడం లేదు. రెండురోజుల క్రితమే సరయూ నహర్ ప్రాజెక్టును ప్రారంభించిన మోదీ సోమవారం తన నియోజకవర్గంలో కాశీ విశ్వనాథ్ కారిడార్‌ను ప్రారంభించి కాశీ వీధుల్లో జనం దృష్టిని ఆకర్షించే అనేక పనులు చేశారు. దేశ రాజకీయాల్లో ప్రజల భావోద్వేగాల్ని తమకు అనుకూలంగా మలుచుకునేందుకు ప్రయత్నించే నేతల్లో తనను మించిన వారు లేరని మోదీ మరోసారి నిరూపించారు. ఈ కార్యక్రమానికి దేశవ్యాప్తంగా వందలాది ఆర్‌ఎస్‌ఎస్ ప్రముఖుల్ని ఆహ్వానించడం, వారితో వారణాసిలో హోటళ్లు, అతిథిగృహాలు కిక్కిరిసిపోవడం, మంత్రులందర్నీ జ్యోతిర్లింగాల పూజకు పంపడం మోదీ ఎవరి మద్దతుపై బలంగా ఆధారపడ్డారో అర్థమవుతుంది. మోదీ భారతదేశ పూర్వవైభవాన్ని పునరుజ్జీవింపచేస్తున్నారని, సనాతన భారతీయ సంస్కృతీ, సంప్రదాయాలకు పెద్దపీట వేస్తున్నారని కాశీ, అయోధ్య, సోమనాథ్ తదితర ఐతిహాసిక స్థలాలను పునరుద్ధరించారని ఆనందపరవశులవుతున్నవారు ఇదే భారతీయ సంప్రదాయంలో భాగమైన ప్రశ్నించే సంస్కృతిని విస్మరిస్తున్నారు. మన ఉపనిషత్తుల్లోనే ప్రశ్నించే తత్వం ఉన్నది. ప్రశ్న- జవాబుల ఆధారంగానే ఉపనిషత్తులను రచించారు. గార్గి, మైత్రేయ లాంటి స్త్రీలు కూడా ఈ ప్రశ్నల పరంపరలో పాల్గొన్నారు. అసలు మనకు ప్రశ్నోపనిషత్తు పేరుతోనే ఒక ఉపనిషత్తు ఉన్నది. దేవుడి ఉనికిని కూడా ప్రశ్నించినవారున్నారు. ప్రశ్న, అన్వేషణల ద్వారానే మనం శాస్త్రీయదృక్పథాన్ని, గణితాన్ని, ఖగోళిక శాస్త్రాల్ని ప్రపంచానికి చాటి చెప్పాము. ఈ మహత్తర విషయాలను మనం మరిచిపోయాం. సాగుచట్టాల్ని ఎందుకు తెచ్చారు, ఎందుకు ఉపసంహరించుకున్నారు, నిత్యావసర వస్తువుల ధరలు ఎందుకు పెరుగుతున్నాయి అన్న ప్రశ్నలకు పార్లమెంట్‌లోనే సమాధానం లభించనప్పుడు బయట లభిస్తాయనుకోవడం అమాయకత్వం. ఆక్సిజన్ అందక మరణించిన వారి లెక్కలు కానీ, నిరసన ప్రదర్శనల్లో మరణించిన రైతుల వివరాలు కానీ ప్రభుత్వం వద్ద ఉండవు. అసలు అలాంటి మరణాల సమాచారమే తమ వద్ద లేవనే సమాధానం వస్తుంది. రిలయన్స్, స్పెన్సర్, బిగ్‌బజార్ ఇత్యాది పెద్ద వ్యాపారసంస్థలు అత్యధికంగా పంట ఉత్పత్తులను సేకరించడం ద్వారా మార్కెట్‌లో కృత్రిమ కొరత ఏర్పడి ధరలు పెరుగుతున్నాయని ఆహార, ప్రజాపంపిణీ శాఖకు చెందిన పార్లమెంటరీ స్థాయీ సంఘం ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తే, ఏ నిత్యావసర ఆహార వస్తువుల నిల్వలపై పరిమితులు లేవని, కావాలంటే రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవచ్చని సమాధానం లభించింది. 2010-11 నుంచి 2018-19 వరకు పెట్రోలియం ఉత్పత్తులపై కేంద్ర ఎక్సైజ్ సుంకం రూ. 76,547కోట్ల నుంచి రూ. 2,29,247కోట్లకు, కస్టమ్స్ సుంకం రూ. 26,282కోట్ల నుంచి రూ. 39,123కోట్లకు పెరిగిందని, ఇతర దేశాల్లో ఈ విషయంలో అనుసరిస్తున్న పద్ధతులకు అనుగుణంగా మన దేశంలో ధరలను సమీక్షించుకోవాలని ఈ స్థాయీసంఘం సూచిస్తే ఆ మొత్తాన్ని మౌలిక సదుపాయాలకు, ఇతర అభివృద్ధి పనులకు ఖర్చు పెడుతున్నామని కేంద్రం స్పష్టంగా సమాధానం చెప్పింది. అంతేకాక వ్యవసాయ రంగంలో మౌలిక సదుపాయాలకు నిధులు సమకూర్చుకోవడం కోసమే 2021-22లో వ్యవసాయ మౌలిక సదుపాయాలు, అభివృద్ధి సెస్‌ను మోపామని ప్రభుత్వం ఖండితంగా సమాధానం చెప్పింది. సమర్థమైన ఆర్థిక నిర్వహణ ద్వారా వనరులను సమకూర్చాల్సిన ప్రభుత్వం ప్రజలపై భారం మోపి మౌలిక సదుపాయాలకు ఖర్చుపెడుతున్నామని చెప్పుకోవడం విడ్డూరం. ఇదే ప్రభుత్వం ఈ ఏడాది మార్చి అంతానికి రూ. 2,02,781 లక్షల కోట్ల మేరకు వ్యాపారవేత్తల మొండిబాకీలను రద్దు చేశామని, గత ఏడేళ్లలో రూ. 10.72 లక్షలకోట్లకు పైగా బకాయిలను రద్దు చేశామని రిజర్వు బ్యాంకు సమాచార హక్కు క్రింద వేసిన ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పింది. రద్దు చేసిన బకాయిల్లో 75శాతం ప్రభుత్వరంగ బ్యాంకులకు చెందినవే. సాధారణంగా ఎంతో ప్రయత్నించి, సాధ్యమైనంత మేరకు వసూలు చేసుకున్న తర్వాత బ్యాంకులు మొండి బాకీల రద్దు విషయం ఆలోచిస్తాయి. కాని మోదీ హయాంలో రుణాల రద్దు విషయంలో పారదర్శకత లేదని ఆరోపణలు వస్తున్నాయి. పెద్ద పెద్ద సంస్థల రుణాలు అవలీలగా రద్దు అవుతుంటే, చిన్నసంస్థల పట్ల బ్యాంకులు ఎలాంటి జాలి చూపించడం లేదు. కార్పొరేట్ సంస్థల నుంచి ముక్కుపిండి బకాయిలు వసూలు చేసే బదులు ప్రజలపై భారీ పన్నుల భారం ఎందుకు మోపుతున్నారని, అవే సంస్థలకు ప్రభుత్వ ఆస్తులను ఎందుకు అమ్మ జూపుతున్నారని అడిగే ప్రశ్నలకు సమాధానం లభించదు. మోదీ కొద్ది రోజుల క్రితం ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ బ్యాంకులు మునిగిపోతే గతంలో రూ. లక్ష వరకే ప్రభుత్వం హామీ ఇచ్చేదని, ఈ మొత్తాన్ని తాము రూ. 5లక్షలవరకు పెంచామని ప్రకటించారు. కాని బ్యాంకుల్లో అధికంగా డబ్బు జమ చేసుకున్నవారి గతేమిటి? అసలు గతంలో రూ. లక్ష వరకు గ్యారంటీ ఇచ్చినప్పటికీ బ్యాంకులు మునిగిన దాఖలాలు లేవు. 1969లో బ్యాంకుల జాతీయీకరణ తర్వాత ఒక్క బ్యాంకు కూడా దివాలా తీయలేదు. దేశమంతటా ప్రైవేట్, విదేశీ బ్యాంకులు తెరిచిన తర్వాత కూడా 87శాతం మంది ప్రజలు ప్రభుత్వ బ్యాంకుల్లో డబ్బులు జమ చేసుకున్నారు. ఆర్థిక మాంద్యం వల్ల ప్రపంచవ్యాప్తంగా అనేక బ్యాంకులు మూసివేతకు గురైనా, భారతీయ బ్యాంకులు దెబ్బతినలేదు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే అయిదు బ్యాంకులు, అనేక ఆర్థిక సంస్థలు దెబ్బతిన్నాయి. లక్ష్మీ విలాస్ బ్యాంకు, పంజాబ్ అండ్ మహారాష్ట్ర కో-ఆపరేటివ్ బ్యాంకు, యస్ బ్యాంకు తదితర బ్యాంకులనుంచి డిపాజిటర్లు తమ డబ్బు తాము విత్ డ్రా చేసుకునేందుకు నానా యాతనలు పడుతున్నారు. పెద్ద నోట్ల రద్దు తర్వాత అవలంబించిన తప్పుడు ఆర్థిక విధానాలద్వారా బ్యాంకులు నష్టాల బారినపడితే వాటిని విలీనం చేయడమో లేక మొండి బాకీలు రద్దు చేసి వాటి బ్యాలన్స్ షీట్లు మెరుగ్గా ఉన్నాయని చూపించుకోవడమో చేస్తున్నారు. బ్యాంకులు మునిగిపోతే రూ. 5 లక్షలవరకు గ్యారంటీ ఇస్తామని చెప్పే బదులు మోదీ అసలు బ్యాంకులే మునిగిపోవని ఎందుకు గ్యారంటీ ఇవ్వలేరు? బ్యాంకులపై పర్యవేక్షణ జరపాల్సిన బాధ్యత రిజర్వు బ్యాంకుది. దేశంలో అత్యధిక మొత్తం ఆర్జించే సంస్థ అయిన రిజర్వు బ్యాంకు రిజర్వులనుంచే కేంద్రం గత కొద్ది సంవత్సరాలుగా తమ పబ్బం గడుపుకుంటున్న మాట నిజం కాదా? 2020-21లోనే రిజర్వు బ్యాంకు రూ. 99,122 కోట్ల మిగులును భారత ప్రభుత్వానికి బదిలీ చేసిందని, ఆర్థిక మంత్రి స్వయంగా సోమవారం లోక్‌సభకు వెల్లడించారు. కేంద్రానికే భారీ మిగులును బదిలీ చేసే రిజర్వు బ్యాంకు సంస్థ ఉండగా బ్యాంకులు ఎందుకు దివాలా తీయాలి? దేశంలో సామాన్య ప్రజలు బ్యాంకుల్లోడబ్బు జమ చేసుకుంటే బడా సంస్థలు బ్యాంకులనుంచి వేలకోట్లు రుణాలు తీసుకుని ఎగ్గొడుతున్నాయి. ప్రభుత్వం ఎవరి పక్షం వహించాలి? ఆలయాలు పునరుద్ధరిస్తే ప్రజలు భక్తిపారవశ్యంలో పడి ప్రశ్నించే స్వభావం ఎల్లవేళలా కోల్పోతారనుకోవడం అమాయకత్వమే!

# రైతు వికాసానికి వినూత్న ఆలోచన

రైతును దేశానికి వెన్నుముక అంటున్నాం. జై కిసాన్ అనేది తరచుగా వినిపించే నినాదం. నిజానికి రైతు పరిస్థితి దయనీయంగా ఉంది. ఇందుకు కారణాలు అనేకం. నీటి వనరులను (బోర్లు) పొందేందుకు భారీగా డబ్బు ఖర్చు చేయాల్సి రావడంబీ మార్కెట్‌లో నకిలీ విత్తనాలు, పంట దిగుబడి పూర్తిగా పర్యావరణ పరిస్థితుల మీద ఆధారపడడం (వర్షం లేకపోవడం, అధిక వర్షం, కీటకాల దాడి, పురుగుమందుల అసమర్థత), ఒక ప్రాంతంలోని రైతులందరూ ఒకే రకమైన పంటను పండించడం వల్ల ధరల్లో అసమతుల్యత మొదలైన కారణాల వల్ల రైతులు నష్టపోతున్నారు. ఈ సమస్యల కారణంగా నేడు చాలామంది రైతులు వ్యవసాయం చేసేందుకు సుముఖంగా లేరు. చేసేవారు కూడా తప్పనిసరి పరిస్థితుల్లో సాగు చేస్తున్నారు. దీనికి ప్రాథమిక కారణం అభద్రతతో కూడుకొన్న రైతు జీవితం. రైతు పంటపై కొంత డబ్బు పెట్టుబడి పెట్టినప్పుడు (స్వంతం కావచ్చు లేదా అప్పుగా తీసుకున్న డబ్బు కావచ్చు) మంచి దిగుబడి రాని పరిస్థితుల్లో పిల్లల చదువులు, వివాహాలు మొదలైన ముఖ్యమైన కుటుంబ ఖర్చులు కూడా భరించలేని దుస్థితికి వెళ్తున్నాడు. ఈ నిస్సహాయత చాలామంది రైతులను ఆత్మహత్యలవైపు నడిపిస్తోంది. అంతేగాక, హైదరాబాద్ వంటి నగరాల్లో ఏటీఎంల దగ్గర ఇతర ప్రదేశాలలో నైట్ వాచ్‌మన్‌గా అతి తక్కువ జీతాలకు పనిచేసే వ్యక్తులు ఎక్కువగా రైతు బంధుత్వానికి చెందిన వారే మనకు తారసపడుతున్నారు! ఇప్పటికే ప్లాస్టిక్ బియ్యం మార్కెట్లోకి రావడం మొదలైంది అనే పుకార్లు వెల్లువెత్తుతున్నాయి. నిజం కాకపోవచ్చు కానీ కచ్చితంగా రైతుల సంఖ్య గణనీయంగా తగ్గిపోతున్నందున మన పిల్లలు ఏదో ఒక రోజు ఈ పరిస్థితిని వాస్తవంగా ఎదుర్కోవలసి ఉంటుంది. అలా జరగకుండా ఉండాలంటే రైతు వర్గాన్ని పరిరక్షించడంపై తీవ్రంగా ఆలోచించాలి. కొన్ని వినూత్న పద్ధతులను అవలంబించడం ద్వారా సాగు పట్ల రైతుల్లో ఉత్సాహం స్థాయిని పెంచవచ్చు. అందుకు, రైతుల స్వచ్ఛంద భాగస్వామ్యంతో అమలు జరిగే ఈ కింది విధానాన్ని ప్రభుత్వమూ, రైతులు పరిశీలించవచ్చును. వివిధ వాతావరణ పరిస్థితుల ఆధారంగా ప్రభుత్వం ఏ పంటవేయాలన్నది సూచిస్తుంది. రైతు సొంత/ కౌలుకు తీసుకున్న భూమిలో పంటను సాగు చేయవలసి ఉంటుంది. దీనికి కావలిసిన నాణ్యమైన విత్తనాలు ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేస్తుంది. ప్రభుత్వం ద్వారానే తగినంత సాగు నీరు అందుతుంది (బోరు బావి/ ఇతర నీటి వనరుల లభ్యత లేని పక్షంలో). ప్రభుత్వం నిర్దేశించే స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ ప్రకారం రైతు సాగు చేయాలి. పని సమయాలు కూడా ఇది ప్రస్తావిస్తుంది. నిర్దేశించిన పద్ధతిలో రైతు సాగు చేస్తున్నారా లేదా అనే విషయాలను పరిశీలించేందుకు ప్రభుత్వం సూపర్వైజర్లను నియమిస్తుంది. అనారోగ్యం వంటి కొన్ని ఆవశ్యకాలపై గైర్హాజరు అనుమతిస్తారు. ఆ సమయంలో రైతు ప్రత్యామ్నాయ మానవశక్తిని అందించాలి. పంట దిగుబడి వచ్చిన తర్వాత ఉత్పత్తులను సేకరించి గోడౌన్లు, మార్కెట్లకు రవాణా చేయడానికి ప్రభుత్వం వనరులను (ఉచితంగా) అందిస్తుంది. మొత్తం సేకరణ, అమ్మకాల బాధ్యత ప్రభుత్వం స్వీకరిస్తుంది. పైన పేర్కొన్న షరతులకు లోబడి సాగు చేసిన రైతుకి పంట దిగుబడి ఎలా వచ్చినప్పటికీ కనీస నెలసరి వేతనం (ఎంత మొత్తం అనేది ద్రవ్యోల్బణం, ఇతర మనుగడ కారకాల ప్రకారం నిపుణుల కమిటీ నిర్దేశిస్తుంది) చెల్లించబడుతుంది. ఈ కనీస వేతనం అసలు ఏమీ రాని/ పేలవమైన దిగుబడి విషయంలో కూడా ఇస్తారు. అధిక దిగుబడి విషయంలో, రైతుకు అదనపు మొత్తం ఇస్తారు. (నిపుణుల కమిటీతో నిర్ణయం). ఉత్పత్తి మార్కెట్‌కు చేరుకున్న తర్వాత, ప్రభుత్వం నిర్ణయించిన ధరల ప్రకారం వినియోగదారులకు విక్రయిస్తారు. వచ్చిన ఆదాయం ప్రభుత్వానికి చెందుతుంది. ఇలా చేయడం వల్ల మధ్యవర్తి వ్యవస్థ కుప్పకూలి రైతుతోపాటు వినియోగదారుడూ లాభపడతారు.

# భారీగా పెరుగుతున్న గేమింగ్స్ ఇండస్ట్రీ

హైదరాబాద్, డిసెంబర్ 15, :రాబోయే కొన్నేళ్లలో దేశంలోని సినిమా ఇండస్ట్రీ, మ్యూజిక్ ఇండస్ట్రీని మించి గేమింగ్ ఇండస్ట్రీ ఎదుగుతుందని రిలయన్స్ అధినేత ముకేశ్ అంబానీ చెప్పిన మాటలు గుర్తుండే ఉంటాయి. దేశంలో గేమింగ్ ఇండస్ట్రీ వేగంగా ఎదుగుతోంది. పెద్ద పెద్ద కంపెనీలు, స్టార్టప్‌లు గేమింగ్ సెక్టార్ వైపు చూస్తున్నాయి. తాజాగా ఈస్పోర్ట్స్ (ఎలక్ట్రానిక్ స్పోర్ట్స్) సెగ్మెంట్ కూడా కంపెనీలను ఆకర్షిస్తోంది. ఇప్పటికే యూరప్, యూఎస్, చైనా వంటి దేశాల్లో బాగా పాపులరయినా ఈస్పోర్ట్స్, ప్రస్తుతం ఇండియాలో కూడా విస్తరిస్తోంది. ఈస్పోర్ట్స్ గేమ్స్‌లో ఇతరులతో పోటీ పడడానికి వీలుంటుంది. కంపెనీలు ఈస్పోర్ట్స్ సెగ్మెంట్‌లో టోర్నమెంట్లను కూడా నిర్వహిస్తాయి. లోకల్‌గా, ఇంటర్నేషనల్‌గా ఉన్న ప్లేయర్లను రిక్రూట్ చేసుకొని టోర్నమెంట్‌లు పెడతాయి. బయట స్పోర్ట్స్‌ను ఫాలో అయ్యేటట్టే ప్రేక్షకులు ఈ వీడియో గేమ్‌ల కాంపిటేషన్‌ను కూడా ఫాలో అవ్వొచ్చు. గెలిచిన వారికి ప్రైజ్ మనీ ఇస్తారు. సాధారణంగా బాగా పాపులరయిన గేమ్స్‌పై కాంపిటేషన్‌ను నిర్వహిస్తుంటారు. చాలా కంపెనీలు ఈస్పోర్ట్స్ వైపు కూడా చూస్తున్నాయని ఎనలిస్టులు అంటున్నారు. త్వరలో లాంచ్ చేయనున్న రేసింగ్ గేమ్‌లో ఈస్పోర్ట్స్ మోడ్‌ను కూడా అందుబాటులో ఉంచుతామని, దీంతో ప్లేయర్లు ఇతర ప్లేయర్లతో పోటీ పడడానికి వీలుంటుందని చెన్నై గేమ్స్ ఫౌండర్ మోహన్ దాస్ అన్నారు. అంతేకాకుండా టోర్నమెంట్‌లు నిర్వహించడానికి వీలుంటుందని చెప్పారు. యూనికార్న్ స్టార్టప్ కంపెనీ మొబైల్ ప్రీమియర్ లీగ్ (ఎంపీఎల్) ఈస్పోర్ట్స్ కోసం సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ కిట్ (ఎస్‌డీకే) ని అందుబాటులోకి తెచ్చింది. గేమ్ డెవలపర్ ఎవరైనా తమ గేమ్స్‌ను ఎంపీఎల్ ఎస్‌డీకేలో అందుబాటులో ఉంచొచ్చు. ఇంకా ఈ స్పోర్ట్స్ ఈవెంట్స్‌ను కూడా నిర్వహించుకోవచ్చు. కరోనా సంక్షోభం తర్వాత దేశంలోని గేమింగ్ డెవలపర్లు ఈస్పోర్ట్స్‌లోని అవకాశాలను కూడా వెతకడం ప్రారంభిస్తున్నారు. చెన్నై గేమ్స్ ఒక ఉదాహరణ మాత్రమేనని ఎనలిస్టులు అంటున్నారు. మరో గేమింగ్ కంపెనీ నెక్స్‌వేవ్ మల్టీమీడియా కూడా ఈస్పోర్ట్స్‌లో అవకాశాలు ఎక్కువని భావిస్తోంది. ఈ కంపెనీ ఇప్పటికే వరల్డ్ క్రికెట్ ఛాంపియన్‌షిప్ 3 (డబ్ల్యూసీసీ3)ని డెవలప్ ,పబ్లిష్ చేసింది. ఈస్పోర్ట్స్ మోడ్ కింద ఈ గేమ్‌లో చిన్న టోర్నమెంట్‌లను ఈ ఏడాది ప్రారంభంలో నిర్వహించామని నెక్స్ట్‌వేవ్ మల్టీమీడియా సీఈఓ రాజేంద్రన్ పీ.ఆర్. అన్నారు. ఆ తర్వాత రెడ్‌బుల్ స్పాన్సర్ చేయడంతో పెద్ద టోర్నమెంట్‌ను కూడా నిర్వహించామని పేర్కొన్నారు. ప్రస్తుతం ఎంపీఎల్ ఈస్పోర్ట్స్ ఎస్‌డీకేను వాడుకోవాలని చూస్తున్నామని చెప్పారు. ప్రొడక్షన్, టెస్టింగ్ విషయంలో ఎంపీఎల్ ఈస్పోర్ట్స్ ఎస్‌డీకే ప్రస్తుతం చివరి దశలో ఉందని అన్నారు. మా గేమ్‌కు కొన్ని కస్టమైజ్డ్ ఈస్పోర్ట్స్ టూల్స్ అవసరమవుతాయని, వీటిని ఎస్‌డీకే అందుబాటులో ఉంచుతోందని చెప్పారు. అంతేకాకుండా ఎంపీఎల్ వంటి పెద్ద కంపెనీలతో కలిసి పనిచేయడానికి వీలుంటుందని, తమ యూజర్ల బేస్ పెరగడానికి సాయపడుతుందని అభిప్రాయ పడ్డారు. ప్రస్తుతం ఇండియన్ గేమింగ్ ఇండస్ట్రీ 1.5 బిలియన్ డాలర్ల (రూ. 11,250 కోట్ల) రెవెన్యూని జనరేట్ చేస్తోందని బోస్టన్ కన్సల్టింగ్ గ్రూప్ (బీసీజీ) ఓ రిపోర్ట్‌లో పేర్కొంది. ఈ రెవెన్యూ 2025 నాటికి మూడు రెట్లు పెరుగుతుందని అంచనా వేసింది. ఇండియన్ గేమింగ్ మార్కెట్‌లో 86 శాతం వాటా మొబైల్ గేమ్‌లదే ఉందని బీసీజీ పేర్కొంది. కాగా, ప్రస్తుతం దేశంలోని ఈస్పోర్ట్స్ సెగ్మెంట్‌లో పబ్జీ, గరెనా ఫ్రీ ఫైర్ వంటి విదేశీ గేమ్స్ ముందున్నాయి. ఎంపీఎల్ వంటి కంపెనీలు ఈ పరిస్థితులను మార్చాలని చూస్తున్నాయి. ఇండియన్ గేమ్స్ ఇంకా ఈస్పోర్ట్స్‌కు దూరంగానే ఉన్నాయి. కానీ, ఇండస్ట్రీ చాలా పెద్దదని, ఇక్కడ లోకల్ ప్లేయర్లను రిక్రూట్ చేసుకొని రీజినల్ టోర్నమెంట్లను నిర్వహించడానికి అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని ఎనలిస్టులు చెబుతున్నారు. దేశంలో ఈస్పోర్ట్స్ మార్కెట్ ఆర్థిక సంవత్సరం 202425 నాటికి రూ. 82 వేల కోట్లకు చేరుకుంటుందని ఈవై ఇండియా అంచనావేసింది. ఈ ఇండస్ట్రీ పెద్ద మొత్తంలో ఎకానమీకి సాయపడుతుందని తెలిపింది. బీసీజీ మాత్రం దేశంలో ఈస్పోర్ట్స్ సెగ్మెంట్ ఇంకా స్టార్టింగ్ స్టేజ్‌లోనే (100 మిలియన్ డాలర్ల వాల్యు) ఉందని, కానీ, వేగంగా విస్తరిస్తోందని పేర్కొంది. పబ్జీ మొబైల్ ఇండియా సిరీస్ 2020 టోర్నమెంట్‌లో టీఎస్ఎం ఎంటిటీ టీమ్ ఫస్ట్ ప్లేస్ నిలిచింది. ఈ టీమ్ రూ. 20 లక్షల ప్రైజ్ మనీని గెలుచుకుంది. సెకెండ్ ప్లేస్‌లో ఫ్రానెటిక్ టీమ్ నిలిచింది. ఈ ఏడాది ఎడిషన్ ప్రస్తుతం జరుగుతోంది. పబ్జీ మొబైల్ ఇండియా సిరీస్ 2019 టోర్నమెంట్‌లో టీమ్‌సోల్ ఫస్ట్ ఫేస్‌లో నిలిచింది. హైదరాబాద్‌లోని జీఎంసీ బాలయోగి ఇండోర్ స్టేడియంలో జరిగిన ఫైనల్‌లో ఈ టీమ్ గెలుపొందింది. మోర్టల్, వైపర్, రోనక్, ఒయాసిస్ తో కూడిన టీమ్‌సోల్ , రూ. 30 లక్షల ప్రైజ్ మనీని అందుకుంది.



## న్యూఇయర్ కోసం సిటీ ఔట్స్

హైదరాబాద్ , డిసెంబర్ 15,:కరోనా సెకండ్ వేవ్ తర్వాత సిటీ నుంచి ఇతర రాష్ట్రాల్లోని టూరిజం ప్రాంతాలకు వెళ్లే వారి సంఖ్య క్రమక్రమంగా పెరుగుతోంది. ఈ ఏడాది అన్ లాక్ తర్వాత వర్క్ ఫ్రమ్ చేస్తున్న ఐటీ ఎంప్లాయిస్ తో పాటు ఇతర జాబ్ లు చేస్తున్న వారు పని ఒత్తిడి నుంచి రిలీఫ్ పొందేందుకు ఫ్రెండ్స్, ఫ్యామిలీతో కలిసి టూర్లకు వెళ్లి వచ్చారు. ప్రస్తుతం వింటర్ సీజన్ కావడంతో బీచ్ ఏరియాలు, హిల్ స్టేషన్లకు వెళ్లేందుకు ఎక్కువ ఇంట్రెస్ట్ చూపిస్తున్నారు. కరోనా కొత్త వేరియంట్ ఒమిక్రాన్ రాకతో ముందస్తుగా ట్రిప్ లకు ప్లాన్ చేసుకుంటున్నారు. క్రిస్మస్, డిసెంబర్ 31ను సెలబ్రేట్ చేసుకునేందుకు సిటీకి 500 కి.మీలోపు ప్రాంతాలను సెలక్ట్ చేసుకుంటున్నారు. గోవా, కర్ణాటక, మహారాష్ట్రలోని పర్యాటక ప్రాంతాల్లోని రిసార్టులు, హోటళ్లలో రూమ్?లను ముందస్తుగా బుక్ చేసుకుంటున్నరు. ఒమిక్రాన్ రాకతో చాలామంది ఓన్ వెహికల్స్ లో వెళ్లడమే బెటర్ అని ఫీలవుతున్నారు. సొంత కార్లు లేకుంటే రెంట్ కి తీసుకుని టూర్లకు ప్లాన్ చేసుకుంటున్నరు. ఫ్యామిలీ, ఫ్రెండ్స్ తో కలిసి సెల్ఫ్ ప్లానింగ్ తో సిటీకి దగ్గరగా ఉండే టూరిజం ప్రాంతాలకు వెళ్తున్నారు. వికారాబాద్ లోని అనంతగిరి హిల్స్, ఆదిలాబాద్ లోని బోయకొండ, ములుగు జిల్లాలోని బొగత, శ్రీశైలం దగ్గరలోని మల్లెల తీర్థం వాటర్ ఫాల్స్ ను చాలామంది విజిట్ చేస్తున్నారు. మరికొందరు తక్కువ బడ్జెట్ లో ట్రిప్ లకు తీసుకెళ్లే టూరిజం సంస్థలను కాంటాక్ట్ అవుతున్నారు. ప్రస్తుతం ఇతర రాష్ట్రాల్లోని హిల్ స్టేషన్, గ్రీనరీ, బీచ్ ఏరియాలు, వాటర్ ఫాల్స్ ఉన్న ప్రాంతాలకు సిటీ నుంచి వెళ్లేవారి సంఖ్య పెరుగుతోంది. చాలామంది వీకెండ్ లో టూర్లకు ప్లాన్ చేసుకుంటుండగా.. సిటీకి వెయ్యి కి.మీలోపు ఉండే హిల్ స్టేషన్లు ఏపీలోని అరకు, లంబసింగి,వజ్రంగి, ఈస్ట్ గోదావరిలోని మారేడ్ మిల్లి, కర్ణాటకలోని చిక్ మంగుళూరు, హంపి, ఉడిపి, గోకర్ణ, మురుదేశ్వర్, బదామి, నాగర్ హోల్ నేషనల్ పార్కులకు ఎక్కువగా వెళ్తున్నారు. బడ్జెట్ ట్రిప్?లను అందించే కొన్ని టూరిజం కంపెనీలు సోషల్ మీడియాలో పబ్లిసిటీ చేస్తున్నాయి. ఫేస్ బుక్ ,ఇన్ స్టాగ్రామ్?లో తక్కువ బడ్జెట్?లో ట్రిప్?ల గురించి పోస్టులను పెడుతూ సిటిజన్లను అట్రాక్ట్ చేస్తున్నాయి. ‘ ప్రతి వీకెండ్ మా సంస్థ నుంచి లంబసింగి, వజ్రంగి, అరకు, కర్ణాటకలోని చిక్ మంగళూరు, గోకర్ణ, మురుదేశ్వర్ ఏరియాలకు తక్కువ బడ్జెట్ లో ట్రిప్ లను ప్రొవైడ్ చేస్తున్నాం. వీటికి సంబంధించిన సమాచారాన్ని ఇన్ స్టాగ్రామ్ లో పోస్ట్ చేస్తాం’ అని హైదరాబాద్ క్యాంపెయినింగ్ క్లబ్ నిర్వాహకుడు చందు తెలిపాడు.

# మంథనిలో కాంగ్రెస్ క్రాస్ ఓటింగ్

కరీంనగర్, డిసెంబర్ 15, : మా ఓట్లు మరో పార్టీకి లాభం చేకూరవద్దని భావించే క్యాంపు ఏర్పాటు చేసుకున్నాం. స్థానిక సంస్థల కోసం పోరాటం చేసే నాయకునిగా ఎంపీపీల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు సారబుడ్ల ప్రభాకర్ రెడ్డికి, మా నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు ఇనుముల సతీష్ కే మా మద్దతు. మీడియాలో కొంతమంది తప్పుడు రాతలు రాస్తున్నారు అన్న రీతిలో సరిగ్గా వారం రోజుల కిందట మంథని కాంగ్రెస్ నాయకులు గోవా క్యాంపు నుంచి విడుదల చేసిన వీడియోల సారాంశం ఇది. జిల్లాలో స్పష్టమైన బలం లేకున్నా మంథని నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ స్థానిక ప్రజాప్రతినిధులు క్యాంపు రాజకీయాలకు తెరలేపడం వెనక ఆంతర్యం ఏంటీ అన్నదే జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ఈ నేపథ్యంలో క్యాంపులో ఉన్న స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఓటర్లు తమపై అవాకులు చెవాకులు పేలుతున్నారన్న రీతిలో కౌంటర్ ఇచ్చారు. కానీ, తీరా ఎన్నికల ఫలితాలు మాత్రం వారి మాటలతో పొంతనలేకుండా ఉన్నాయి.మంథని నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి ఏకంగా 37 మంది స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు ఎన్నికయ్యారు. వీరిలో కొంతమంది ప్రతిపాదించడంతో ఇదే నియోజకవర్గానికి చెందిన ఇద్దరు నామినేషన్ దాఖలు చేయగా ఒకరు విత్ డ్రా అయ్యారు. మరో అభ్యర్థి ఇనుముల సత్యనారాయణ మాత్రం బరిలో నిలిచారు. ఉన్నట్టుండి మంథని కాంగ్రెస్ నాయకులు క్యాంపు రాజకీయాలకు తెరలేపడం అందరిని విస్మయపరిచింది. విక్టరీ మార్క్ చేరుకునేందుకు అవసరమైన మెజార్టీ లేకున్నా ఒక్క మంథని నియోజకవర్గానికి చెందిన వారే క్యాంపు రాజకీయాలకు శ్రీకారం చుట్టడంతో అధికార పార్టీ అభ్యర్థులకు చుక్కలు చూపిస్తారా లేక మరేదైనా కారణమా అన్న చర్చ సాగింది. అంతేకాకుండా ఉమ్మడి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేస్తున్న వారి కోసం టీఆర్ఎస్ పార్టీలో కోవర్టు ఆపరేషన్ చేసి సక్సెస్ అవుతారా? అన్న డిస్కషన్ కూడా జరిగింది. మంథని నాయకులు మాత్రం తాము సారబుడ్ల ప్రభాకర్ రెడ్డి, ఇనుముల సత్యనారాయణలకు మద్దతు ఇస్తున్నామని ప్రకటించడంతో సంచలనం కల్గించింది. మాటకు కట్టుబడి ఉంటారని, తాము నమ్ముకున్న ఓటర్లు మాత్రం తమకు అండగా నిలుస్తారని ఇరువురు అభ్యర్థులు కూడా సంతోషం వ్యక్తం చేశారు.మంగళవారం ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు విడుదల కావడంతో ఇనుముల సత్యనారాయణ, సారబుడ్ల ప్రభాకర్ రెడ్డిలు షాక్‌కు గురయ్యారనే చెప్పాలి. బ్యాలెట్ బాక్సులు ఓపెన్ చేసిన తరువాత తమకు ఎవరూ అండగా నిలబడలేదని మనస్థాపానికి గురయ్యారు. మంథని కాంగ్రెస్ నాయకుడు ఇనుముల సతీష్ కు ఒక్క ఓటు పడకపోగా, సైదాపూర్ ఎంపీపీ, ఎంపీపీల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు సారాబుడ్ల ప్రభాకర్‌కు 3 ఓట్లు మాత్రమే పోలయ్యాయి. తమకు అండగా నిలుస్తామని బాహాటంగానే మంథని స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు ప్రకటించినా ఓటు వేసే సమయానికి మాత్రం మనసు మార్చుకున్నారని వేదన పడుతున్నారు. చివరి క్షణంలో మారిన సమీకరణాల వల్లే ఈ పరిస్థితి తయారైందని అనుకుంటున్నారు. కనీసం తమను ప్రతిపాదించిన వారు కూడా తమకు ఓటేయకపోవడం ఏంటా అని వారు మదనపడిపోతున్నారు. ఏది ఏమైనా మంథని కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రజా ప్రతినిధుల మాటలకు చేతలకు పొంతన లేదని మాత్రం అభ్యర్థులు వ్యాఖ్యానిస్తున్నారు.

## కారులో జోరు కనిపించని మూడేళ్ల జోష్




హైదరాబాద్, డిసెంబర్ 15, :రాజకీయ వ్యూహాలు పక్కాగా అమలు చేసి సక్సెస్ అవ్వడంలో కేసీఆర్ తోపు లీడర్ అనే చెప్పాలి. ఆయన ఏదైనా వ్యూహం వేస్తే ప్రత్యర్థులు చిత్తు అవ్వాల్సిందే. ఇక ఆయన కీలక వ్యూహాల్లో ఒకటి ముందస్తు ఎన్నికలు. అసలు అనూహ్యంగా కేసీఆర్ ముందస్తు ఎన్నికలకు వెళ్ళి ఎలా గెలిచారనే విషయం అందరికీ తెలిసిందే. రాష్ట్రం విభజన జరిగాక?2014లో జరిగిన ఎన్నికల్లో బొటాబొటి మెజారిటీతో కేసీఆర్ అధికారంలోకి వచ్చిన విషయం తెలిసిందే. అయితే ఆ తర్వాత ఇతర పార్టీ ఎమ్మెల్యేలని లాగేసుకుని పార్టీని బలోపేతం చేశారు.ఇంతవరకు అంతా బాగానే ఉంది..మామూలుగా మళ్ళీ తెలంగాణ అసెంబ్లీకి 2019లో ఎన్నికలు జరగాలి. కానీ కేసీఆర్ అనూహ్యంగా..ముందస్తుకు వెళ్ళిపోయారు. 2018 సెప్టెంబర్‌లోనే ఈ ముందస్తుకు ఆలోచన చేశారు. కానీ ప్రత్యర్థులు ముందస్తు ఊహించలేదు. ప్రత్యర్థులు అలెర్ట్‌గా లేని సమయంలోనే కేసీఆర్ ఊహించని స్టెప్ వేశారు. వెంటనే ప్రభుత్వాన్ని రద్దు చేయడం..ఎన్నికలకు వెళ్లిపోవడం జరిగాయి. ఈ ప్రక్రియ అంతా వెంటవెంటనే జరిగిపోయింది.దీంతో ప్రత్యర్థి పార్టీలు కొలులేకపోయాయి. పైగా కాంగ్రెస్-టీడీపీలు పొత్తు పెట్టుకోవడం కేసీఆర్‌కు బాగా కలిసొచ్చింది. మళ్ళీ సెంటిమెంట్‌తో అదిరిపోయే విజయాన్ని సొంతం చేసుకుని అధికారంలోకి వచ్చేశారు. కరెక్ట్‌గా 2018 డిసెంబర్ 7న ఎన్నికలు జరిగాయి?. 11న ఫలితాలు వచ్చాయి.. 13న ఎన్నికల ప్రక్రియ ముగిసింది. అంటే కరెక్ట్‌గా టీఆర్ఎస్ అధికారంలోకి వచ్చి మూడేళ్లు అయింది.అయితే మూడేళ్లు పూర్తి అయిన సందర్భంగా ఎక్కడా కూడా టీఆర్ఎస్ శ్రేణులు సంబరాలు జరుపుకోలేదు. అసలు ఏ నేత కూడా మూడేళ్ళ పాలన గురించి ఒక్క మాట మాట్లాడలేదు. అటు కేసీఆర్ ఏమో..తమిళనాడు పర్యటనలో ఉన్నారు. ఇటు కేటీఆర్ గానీ, హరీష్‌లు గానీ మూడేళ్ళ పాలనపై ఏ మాత్రం స్పందించలేదు. అంటే తమ పాలనపై ప్రజలకు అసంతృప్తి ఉందని చెప్పి నేతలు స్పందించలేదా? లేక నెక్స్ట్ ఎలా అధికారంలోకి రావాలనే ఆలోచనతో ఉన్నారా? అనేది తెలియడం లేదు. కానీ ప్రజల్లో అసంతృప్తి ఉందని మాత్రం అర్ధమవుతుంది..అందుకే కారులో జోరు లేదు.

## శిల్పా కేసులో ట్విస్ట్



హైదరాబాద్, డిసెంబర్ 15, :: ఒకటి కాదు రెండు కాదు.. శిల్పాచౌదరిని మూడుసార్లు కస్టడీలోకి తీసుకున్నారు పోలీసులు. కానీ ఏ సమాచారం రాబట్టారు.. ఎంత మేర మోసాలు గుర్తించారు.. అంటే నో ఆన్సర్. ఇన్ని రోజుల్లో పోలీసులు ఏం సాధించారు? ఎంత సొత్తు స్వాధీనం చేసుకున్నారు అంటే నో ఆన్సర్. ఆఖరికి ఆమె బ్యాంకు లాకర్లలో ఏదో ఉందని వెళ్లిన పోలీసులకు నిరాశే ఎదురైంది. శిల్పాచౌదరి దంపతులను కోకాపేట్‌లోని యాక్సిస్ బ్యాంకుకు తీసుకెళ్లి, ఆమె లాకర్లపై ఆరా తీశారు నార్సింగి పోలీసులు. కేసుకు సంబంధించి కీలక ధ్రువపత్రాలతో పాటు నగదు, స్థిరాస్తుల వివరాలు బయటపడొచ్చని భావించారు. కానీ ఆ లాకర్లను చూసి అవాక్కయ్యారు. బ్యాంక్ లాకర్‌లో ఏమి గుర్తించలేక పోయారు పోలీసులు.ఎటువంటి నగదు, బంగారు ఆభరణాలు గుర్తించలేదు. ఓ సొసైటీకి సంబంధించిన డాకుమెంట్స్ మాత్రమే స్వాధీనం చేసుకున్నారు. శిల్పాచౌదరిని తిరిగి ఎస్వోటి కార్యాలయానికి తరలించారు. ఇన్ని రోజుల ఇంటరాగేషన్‌లో కొండను తవ్వి ఎలుకను పట్టారనే విమర్శలు వస్తున్నాయి. ప్రశ్నలతో శిల్పను ఉక్కిరిబిక్కిరి చేయడం కాదు-పోలీసుల్నే శిల్ప ఆటాడుకుంటోందనేది టాక్. పైగా, తప్పుడు ఇన్ఫర్మేషన్‌తో పోలీసుల్ని శిల్ప తప్పుదారి పట్టిస్తోందనే రీసౌండ్ వస్తోంది. శిల్పపై మొత్తం ఏడు కేసులు నమోదైతే, మూడు కేసుల్లో మాత్రమే ఇప్పటివరకు కొంత క్లారిటీ వచ్చింది. మొత్తం రెండు వందల కోట్లు నొక్కేసిందనేది ఆరోపణ. ఈ లెక్క ఇంకా ఎక్కువే ఉండొచ్చనేది టాక్.

# మణుగూరులో ఆగని భూకబ్జాలు

ఖమ్మం, డిసెంబర్ 15, :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భూర్గంపాహాడ్ మండలం సారపక పట్టణంలోని గాంధీనగర్, భాస్కర్ నగర్ ఏరియాలోని సర్వే నెంబర్ 262లోని ప్రభుత్వ, అసైన్డ్‌మెంట్ భూములు కొంత మంది వ్యక్తుల ద్వారా కబ్జాలకు గురవుతున్న పట్టించుకున్న నాధుడే కరువయ్యారు. ఆ ప్రాంతంలోని కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు, రెవెన్యూ అధికారులు, సిబ్బంది ప్రోత్సాహంతోనే అసైన్డ్‌మెంట్ భూముల కబ్జా దందా జరుగుతోందని పట్టణ ప్రజలు చెబుతున్నారు. పట్టణంలోని గాంధీనగర్, భాస్కర్ నగర్ ప్రాంతంలో యథేచ్ఛగా అసైన్డ్‌మెంట్ భూముల క్రయవిక్రయాలు కొందరు రెవెన్యూ సిబ్బంది కనుసన్నల్లోనే జరుగుతుండటం గమనార్హం.పేదప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు డబ్బు ఆశ చూపి విలువైన అసైన్డ్‌మెంట్ భూములను తమ వశం చేసుకుని కోట్ల రూపాయలకు అమ్మకాలు సాగిస్తూ కొత్త దందాకు తెరలేపారు.పీవోటీ చట్టానికి విరుద్ధంగా రెవెన్యూ అధికారులు సైతం అసైన్డ్‌మెంట్ భూముల క్రయవిక్రయాలకు తమ వంతు సహకారం అందిస్తున్నారు. ఆ శాఖలోని సిబ్బంది ఏ స్థాయిలో అక్రమాలకు పాల్పడుతున్నారో గాంధీనగర్, భాస్కర్ నగర్ పట్టణానికి వెళ్లి చూస్తే అర్థమవుతోంది. ప్రభుత్వం పీవోటీ (ప్రొజీషియన్ ఆఫ్ ట్రాన్స్‌ఫర్)చట్టాన్ని తెరపైకి తెచ్చినా అసైన్డ్‌మెంట్ భూముల కబ్జాలు మాత్రం ఆగడం లేదు. అసైన్డ్‌మెంట్ భూముల క్రయవిక్రయాలు చేయొద్దని ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలిచ్చిన విషయం తెలిసిందే. అయినా నిరుపేదలకు కేటాయించిన అసైన్డ్ మెంట్ భూముల క్రయవిక్రయాలు ఆగడం లేదు. రియల్ ఎస్టేట్ వ్యాపారులు మాత్రం ఏటా కోట్లు గడిస్తున్నారు. రెవెన్యూ సిబ్బంది సహకారంతోనే ఈ అక్రమ దందా సాగుతోందని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. అసైన్డ్‌మెంట్ భూములను ప్లాట్లుగా మార్చడంతో అవి పెద్దఎత్తున చేతులు మారుతున్నాయి. కాసులకు కక్కుర్తిపడి కొందరు రెవెన్యూ సిబ్బంది రియల్ ఎస్టేట్ వ్యాపారులతో కుమ్మక్కై భూ దందా చేస్తున్నట్టు తెలుస్తోంది. సారపక పట్టణంలోని సర్వే నెంబర్ 262 రియల్ ఎస్టేట్ వ్యాపారులు, స్థానిక రెవెన్యూ అధికారులు కలిసి అసైన్డ్ ల్యాండ్స్‌ను ప్లాట్లుగా చేసి అమ్మడమే ఇందుకు నిదర్శనం. సారపక పట్టణంలో కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు సర్వే నెంబర్ 262 అసైన్డ్‌మెంట్ భూములను కబ్జా చేసి ప్లాట్లుగా మార్చి కోట్ల రూపాయలకు అమ్ముతున్నారని పట్టణంలోని కొందరు వ్యక్తులు హైకోర్టును ఆశ్రయించి పిటీషన్ వేస్తున్నారంటూ మండలంలో జోరుగా ప్రచారం సాగుతోంది.రెవెన్యూ అధికారులు రియల్ ఎస్టేట్ వ్యాపారులకు కొమ్ముకాస్తుంటే అసైన్డ్‌మెంట్ భూములను ఎవరు కాపాడుతారని పట్టణంలో కొందరు వ్యక్తులు ప్రశ్నిస్తున్నారు.

# నిరు పేదలకు అన్యాయం జరుగుతున్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు



పాలేరు డిసెంబర్ 15 ప్రజాపాలన ప్రతినిధి నేలకొండపల్లి మండలం రాజేశ్వర పురం గ్రామంలో డబుల్ బెడ్ రూమ్ పంపిణీ కార్యక్రమం జరిగింది ఆ కార్యక్రమంలో ఎంతమంది అర్హతలు ఉంటే దానిలో 35 మందిని సెలక్షన్ చేసి మళ్లీ ఉన్న 19 డబుల్ బెడ్రూ గాను ఈ ముప్పై ఐదు మంది ని డ్రా చేయడం జరిగింది కానీ 35 మందిలో 19 మందికి మాత్రమే ఇల్లు లభించాయి మిగతా 16 మందికి కి మాత్రం విల్లు లభించలేదు ఈ సందర్భంగా నిరుపేద కుటుంబం మునిగంటి వీరబాబు అనే వ్యక్తి గత ఎనిమిది సంవత్సరాలుగా ఇల్లు వస్తది అని ఎదురు చూస్తూ జీవనం గడుపుతున్నాడు తీరా ఈరోజు డిసెంబర్ 15వ తారీఖు నాడు ప్రభుత్వ అధికారులు లాటరీ ద్వారా రా తీయగా డబల్ బెడ్రూమ్ రాలేదని మనస్థాపానికి గురై పురుగుల మందు త్రాగటం జరిగింది ఇది టిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇవ్వటంలో ఫెయిల్ అయింది ఈ ప్రభుత్వం నిరుపేద కుటుంబాల ప్రాణాలతో చెలగాటం ఆడుతుందని టిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చి ఎనిమిది సంవత్సరాలు అవుతున్న పదివేల మంది నివసించే మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలో 8 సంవత్సరాలకు 16 డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కట్టించడం ఎంతవరకు న్యాయం అని కావున ఇది మా కాంగ్రెస్ పార్టీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నాం అర్హత ఉన్న ప్రతి ఒక నిరుపేద కుటుంబానికి డబుల్ బెడ్రూం కట్టించి ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నాం లేని పక్షాన మా కాంగ్రెస్ పార్టీ తరపున ప్రతి గ్రామం నుండి ఈ ప్రభుత్వం పై నిరుపేద కుటుంబాల కు న్యాయం జరిగే వరకు పోరాడుతామని గ్రామాలలో వేలాది మంది నిరుపేద కుటుంబాలు ఉంటే ఊరికే ఒక పది పదిహేను డబుల్ బెడ్ రూమ్ లో మాత్రమే ఇస్తే మిగతా కుటుంబాలు పరిస్థితి ఏంటని ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబం డబుల్ బెడ్ రూమ్ ఇళు వచ్చేవరకూ కాంగ్రెస్ పార్టీ తరపున పోరాడుతామని అలాగే పురుగుల మందు తాగిన మునిగంటి వీరబాబు కి మరి మెరుగైన వైద్యం అందించాలని అలాగే ప్రభుత్వం తరపున వైద్య ఖర్చులు ప్రభుత్వమే భరించాలని అలాగే ఆ కుటుంబానికి డబల్ బెడ్ రూమ్ ఇవ్వాలని మా కాంగ్రెస్ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సేవాదళం కన్వీనర్ బచ్చల కూరి నాగరాజు పాలేరు నియోజకవర్గ బీసీసెల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెర్రిపోతుల సత్యనారాయణ జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజని నేలకొండపల్లి మండలం నల్లగొండ బద్రి పాల్గొన్నారు

## ప్రమాద బాధితునికి ఆర్థిక సహాయం



కొడిమ్యాల, డిసెంబర్ 15 (ప్రజాపాలన ప్రతినిధి):కొడిమ్యాల మండలం లోని గౌరపూర్ గ్రామానికి చెందినమ్యాక రవీందర్ ఇటీవలి కాలం లో ప్రమాదం జరిగి గాయలు కాగా బుధవారం గౌరపూర్ గ్రామం లో రవీందర్ ను పరామర్శించి పుణుగోటి కృష్ణారావు ఐదువేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమం లో కృష్ణారావు తో పాటు గౌరపూర్ సర్పంచ్ బొడ్డు విజయలక్ష్మి -రమేష్, సర్పంచ్ గరిగంటి మల్లేశం, నాయకులు రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## చింతల నర్సింహారెడ్డి పై దాడిని ఖండించిన దర్గా దయాకర్ రెడ్డి



మేడిపల్లి, డిసెంబర్ 15 (ప్రజాపాలన ప్రతినిధి) :పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 20వ డివిజన్ టీఆర్ఎస్ పార్టీ నాయకుడు చింతల నర్సింహారెడ్డి పై స్థానిక కార్పొరేటర్ కౌడే పోచయ్య అనుచరులు దాడి చేయడాన్ని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ టీఆర్ఎస్ అధ్యక్షులు దర్గా దయాకర్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన చింతల నర్సింహారెడ్డిని స్థానిక హాస్పిటల్ మురుగన్ లో చేర్పించారు. ఈ ఘటన పై దర్గా దయాకర్ రెడ్డి మీడియా సమావేశం పెట్టి దాడికి కారకులైన వ్యక్తులపై తగు విచారణ జరిపించి చర్యలు తీసుకోవలని పోలీస్ లను డిమాండ్ చేశారు.

## రాజకీయాల్లో యువత పెద్ద ఎత్తున ముందుకు రావాలి

**రామ సాయం మాధవరెడ్డి...**



పాడేరు డిసెంబర్ 15 ప్రజా పాలన ప్రతినిధి :తెలంగాణ రాష్ట్ర మహిళ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు శ్రీమతి రామసహాయం మాధవిరెడ్డి ని ఈరోజు వారీ నివాసంలో పుష్పగుచ్చం ఇచ్చి మర్యాద పూర్వకంగా కలసిన ఎన్ యాస్ యు ఐ డిస్ట్రిక్ట్ వైస్ ప్రెసిడెంట్ జీ. మోహన్ , పాలేరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ నాయకులు పిడమర్తి రాజేష్ఈ సందర్భంగా పాలేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఎదుగుదలకు కీ కృషిచేయాలని కోరడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువత రాజకీయల్లోకి రావాలని ,వారికి కాంగ్రెస్ పార్టీ వారికి ఎప్పుడూ అండగా ఉంటుంది అని చెప్పడం జరిగింది.. పాలేరు నియోజకవర్గం కాంగ్రెస్ కు కంచుకోట అని రాబోయే రోజుల్లో పార్టీ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషిచేస్తాను అని చెప్పారు.. నియోజకవర్గంలో ఎవరికీ ఆపద వచ్చిన నేను ఉన్నానంటూ ఈ సందర్భంగా వారు చెప్పారు..

## దళితుల ఐక్యతతోనే రాజ్యాధికారం సాధ్యం

**మాల మహానాడు జిల్లా అధ్యక్షులు మ్యాదరి శ్రీహరి**



జగిత్యాల, డిసెంబర్,15 ( ప్రజాపాలన ప్రతినిధి): దళితులు ఐక్యంగా ఉంటేనే రాజ్యాధికారం సాధ్యమని, ఎస్సీ వర్గీకరణ సాధ్యం కాదని పార్లమెంట్ తేల్చిచెప్పింది అన్నదమ్ముల్ల కలిసి ఉంటేనే రాజ్యాధికారం సాధిస్తారని కొంతమంది అగ్రవర్ణాలు జీర్ణించుకోలేక కుట్రలు చేస్తున్నారు అని తెలంగాణ మాల మహానాడు జగిత్యాల జిల్లా అధ్యక్షులు మ్యాదరి శ్రీహరి అన్నారు. బుధవారం జగిత్యాల ప్రెస్ క్లబ్ లో శ్రీహరి మాట్లాడుతూ గతంలోనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వర్గీకరణ కు మద్దతు ఇచ్చిన ఆడిసాధ్యం కాకపోయినా ఇదే మాదిగ సోదరులకు ఎమ్మెల్సీ కవిత ఢిల్లీ పోస్టర్ ఆవిష్కరించడం హాస్యాస్పదం అన్నారు. అనంతరం జగిత్యాల జిల్లా లక్ష్మీపూర్ లో నూతన నియామకాలను చేపట్టారు గ్రామ సర్పంచ్ చెరుకు జాన్ ఆధ్వర్యంలో జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు సంద్రపు విజయ్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులుగా అరికేల జగన్, మండల ప్రధాన కార్యదర్శిగా మేసు వెంకటేష్, ఉపాధ్యక్షులుగా నక్క శేఖర్, మండల యువజన ప్రధాన కార్యదర్శిగా నక్క శ్రీకాంత్, గ్రామ అధ్యక్షులుగా లక్కమ్ అక్షయ్ లను నియమించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తరాల మహేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు నర్రా రాజు, జిల్లా ఉపాధ్యక్షులు కల్లు అరుణ్ కుమార్, యువజన ప్రధాన కార్యదర్శి కీర్తి కుమార్, నియోజక వర్గ అధ్యక్షులు కోడిపెల్లి సురేష్, జిల్లా ఉపాధ్యక్షులు అరికేల జగన్, జగిత్యాల రూరల్ మండలం అధ్యక్షులు కొండ రాకేష్, జక్కుల అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ




బెల్లంపల్లి ,డిసెంబర్ 15, ప్రజా పాలన ప్రతినిధి: లయన్స్ క్లబ్ 320జి జిల్లా గవర్నర్ నాగుల సంతోష్ జన్మదినాన్ని పురస్కరించుకొని స్థానిక పాతబస్టాండ్ వద్ద గల ఆక్స్ఫర్డ్ ప్రైవేటు పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు చలికాలాన్ని దృష్టిలో ఉంచుకొని వులన్ బ్లాంకెట్లను పిల్లలకు మాస్క్ లను పంపిణీ చేశారని లైన్స్ క్లబ్ అధ్యక్షులు నాగేంద్ర తెలిపారు. ఈ సందర్భంగా నాగేంద్ర మాట్లాడుతూ కరోనా కష్టకాలంలో వారు చేసిన సేవలకు వారికి లయన్స్ క్లబ్ బెల్లంపల్లి సింగరేణి వారు బ్లాంకెట్స్ మరియు పిల్లలకు మాస్కులు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్ జంపాల రజిత, అధ్యక్షులు నాగేంద్ర , కార్యదర్శి సదాశివ, కోశాధికారి వంగల ఉమారాని , జిల్లా చైర్మన్ చక్రపాణి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.


ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | |
|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | చేవెళ్ల | 9849526878 |
| డి. వరప్రసాద్ | తెల్లాపూర్ | 9553999990 |
| గణేష్ | బాలాపూర్ | 7993047109 |
| నరోత్తమ్‌రెడ్డి | మేడిపల్లి | 9346970159 |
| వెంకటచారి | మందమర్రి | 9440868581 |
| వెంకటస్వామి | మంచిర్యాల | 9515048103 |
| కళ్యాణ్ సి.ఎం. | కూకట్‌పల్లి | 7842672389 |
| ఎం. గైబులు | వికారాబాద్ | 9704570475 |
| జి.వి. శైలజ | శేర్లింగంపల్లి | 8919627871 |
| సత్య కిషోర్ | సిద్దిపేట | 6309723472 |
| బోడ మనోహర్ నంద | కరీంనగర్ | 9492927684 |
| బోడ మమత | జగిత్యాల | 9491127684 |
| రాజేందర్ ప్రసాద్ | ఖమ్మం | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | మధిర | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | పాలేరు | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | మయూర్ సెంటర్ | 9160400339 |
| మాలేడు నరేందర్ | ఖమ్మం రూరల్ | 8074550397 |
| టిఎస్.చక్రవర్తి | ఖమ్మం టౌన్ | 9948327333 |
| కోన.నరసింహారావు | మధిర రూరల్ | 9949426541 |
| ఆర్.శ్రీనివాస్ | ఎర్రుపాలెం మండలం | 8501020885 |
| బుక్య.శ్రీను | బోనకల్ | 868810293 |
| రత్నకిషోర్ నంద్రు | ఎర్రుపాలెం | 8142196692 |
| సి.మల్లేష్ | ఇబ్రహీపట్నం | 9618028334 |
| భుక్య శ్రీను | బోనకల్ | 86881020885 |
| సాయికృష్ణ | వైరా | 9951486635 |
| పి.పండు | చేవేళ్ల | 9963293635 |
| గొల్లపూడి దశరథన్ | జిల్లేడు, చౌదరిగూడ | 9951334682 |
| పుప్పాల కిరణ్ కుమార్ | రాజేంద్రనగర్ | 9666603538 |


## మధ్యాహ్న భోజన నిర్వాహకుల వేతనాలు చెల్లించాలని రాస్తారోకో



మంచిర్యాల బ్యూరో, (దండేపల్లి) డిసెంబర్15, ప్రజాపాలన : ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన నిర్వాహకుల వేతనాలు పెంచాలని కోరుతూ మంచిర్యాల జిల్లా దండెపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద రోడ్డుపై నిర్వాహకులు రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన నిర్వాహకుల జిల్లా అధ్యక్షుడు శ్రీదేవి మాట్లాడుతూ కూరగాయల రేట్లు పెరిగినందున ఒక్కో విద్యార్థికి పన్నెండు రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కోడి గుడ్డు కు ప్రభుత్వం నాలుగు రూపాయలు చెల్లిస్తుందని ప్రస్తుతం ఏడు రూపాయలకు పెరిగిందని కోడి గుడ్డు కు ఏడు రూపాయలు చెల్లించాలని వారు నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన నిర్వాహకులకు గౌరవ వేతనం ప్రతి నెల పది వేల ఐదు వందల రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు. మూడు నెలలుగా పెండింగ్లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలన్నారు. రాస్తారోకో చేస్తున్న నిర్వాహకులకు బిజెపి, జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ రావు, సతీష్. కాంగ్రెస్ పార్టీ నాయకులు ముత్యాల శ్రీనివాస్, కట్కూరు రాజన్న,తదితరులు పాల్గొన్నారు.

## 18 సం.లు వయస్సు నిండిన ప్రతి ఒక్కరు వ్యాక్సిన్ తీసుకోవాలి

**జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్**



మంచిర్యాల బ్యూరో, డిసెంబర్ 15, ప్రజాపాలన: జిల్లాలో 18 సం?లు నిండిన ప్రతి ఒక్కరు కొవిడ్ వ్యాక్సినేషన్ రెండు డోసులు తప్పనిసరిగా తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలోని పలు కళాశాలలను సందర్శించి విద్యార్థినీ, విద్యార్థులతో వ్యాక్సినేషన్ కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఒమిక్రాన్ వేరియంట్ వైరస్ వ్యాప్తి వేగంగా జరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరు వ్యాక్సిన్ తీసుకొని వైరస్ను ఎదుర్కొనేందుకు సిద్దంగా ఉ 0డాలని, కళాశాలల పరిధిలో 18 సం?లు నిండిన విద్యార్థినీ, విద్యార్థుల జాబితా తయారు చేసి అందించాలని, జాబితా ప్రకారంగా మొబైల్ వ్యాక్సినేషన్ బృందాలు టీకాలు అందించడం జరుగుతుందని, వ్యాక్సిన్పై అపోహలు, సందేహాలు, ఇతర వివరాలకు 9492120078 నంబర్లో సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన జోనల్ విధానంతో ఉద్యోగుల కేటాయింపు: జిల్లా కలెక్టర్ నిఖిల



వికారాబాద్ బ్యూరో 15 డిసెంబర్ ప్రజాపాలన : నూతన జోనల్ విధానం క్రింద ఉద్యోగుల కేటాయింపు పై ప్రధాన కార్యదర్శి సోమేశ్ కుమార్ మంగళవారం అన్ని జిల్లాల కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ఈ నెల 16 లోగా జిల్లా, జోనల్, మల్టీ జోనల్ ప్రక్రియ పూర్తి చేయాలని, 20వ తేదీలోగా ఉద్యోగుల కేటాయింపు ఆదేశాల తర్వాత వారం రోజుల్లో ఉద్యోగులు విధుల్లోకి చేరాలని ఆదేశించారు. ఉద్యోగుల స్థానిక కేడర్ కేటాయింపులకు సంబంధించి ప్రభుత్వం జారీ చేసిన 317 జీవో, ఉద్యోగుల నుండి తీసుకునే ఆప్షన్, సీనియారిటీ ,ప్రాధాన్యతల జాబితా, కమిటీల సమావేశాలు ఆయా జిల్లాలకు కేటాయింపు మొత్తం ప్రక్రియను సకాలంలో పూర్తి చేయాలని, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తి చేయాలని, అంతేకాక స్పెషల్ కేటగిరీలకు ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రేపటి లోగా శాఖల వారీగా జిల్లా, జోనల్ వారీగా ప్రక్రియ పూర్తి చేసి ఒక కాపీ తనకు పంపించాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా అదనపు కలెక్టర్లు మోతిలాల్, చంద్రయ్య,జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఐటిఐ ని అద్దె బవనం నుంచి తొలగించాలి



జన్నారం రూరల్, డిసెంబర్15, ప్రజాపాలన ప్రతినిధి: మండల కేంద్రం లోని ఐటిఐ కాలశాల ను అద్దె బవనంలో నుంచి ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో నికి మార్చాలని కోరుతూ రాష్టా విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రరేడ్డికి జన్నారం జడ్పీటీసీ ఎర్ర చంద్రశేఖర్ వినతిపత్రం అందజేశారు. బుధవారం రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ని కలిసి మండలం లోని పలు విద్యాసంస్థలకు సంబంధించిన అభివృద్ధి పై వివరించారు. ఈ సందర్భంగా అద్దె బవనంలో ఐటిఐ కళాశాల నిర్వాహలో తలెత్తుతున్న సమస్యలను వివరించారు. మంత్రి సానుకూలంగా స్పందించారని , జిల్లా విద్యాశాఖ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారని జడ్పీటీసీ తెలిపారు.

# నేను పుట్టి పెరిగిన ప్రపంచం..



బిఎస్.రాములు

## అ ఆలు

వాళ్లు ప్రభుత్వోద్యోగం చేస్తున్నారు. పొరుగింటి జి.ఆర్.నరసయ్య హైస్కూల్ హెడ్మాస్టర్‌గా పని చేస్తుండేవాడు. సమీపంలోని దాసరి యతిరాజం పైరవీ కారుగా, దాసరి రాఘవులు హెడ్మాస్టరుగా పనిచేస్తుండేవాడు. మా సందులో వున్న వాళ్లు ఇద్దరు పట్వారీలుగా పనిచేసేవారు. మరో ఇల్లు బుక్కా వాళ్లది. వాళ్లు నశ్యం, బుక్కా గులాలు, కుంకుమ తయారు చేయించి అమ్మే వాళు. అందులో ఒకాయన తహసిల్ ఆఫీసులో ఉద్యోగం చేసే వాడు. ఇలా ఇంటి చుట్టూతా నా కన్నా ఇరవయ్యేళ్ల ముందు చదువుకొని ఉద్యోగాలు చేసి మధ్య తరగతిగా ఎదిగిన వారు ఉండేవారు. వారి కొలీగ్స్‌కు మంచి భోజనం పెట్టి మాకు కులభోజనం, బొక్కల చారుతో పెట్టడం ద్వారా ఇన్‌ఫీరియారిటీ కాంప్లెక్స్‌కు గురి చేశారు. వారి పట్ల ఒక విభజన రేఖతో పాటు కాస్త ద్వేషం కూడా మనసులో అంకురించేటట్లు చేశారు. అలా సాంఘిక వివక్ష, కుల వివక్ష కులంలోనే కొనసాగించారు. తమ ఆర్థిక, సామాజిక అంతస్తును మా ముందు ప్రదర్శించి ఆధిక్యతను చలాయించారే తప్ప ఏ విషయంలో కూడా వాళ్లు ఏనాడూ సహకరించలేదు. సలహాలు ఇవ్వలేదు. సలహాలు అడగడానికి అవకాశమే లేని విధంగా వారు మమ్మల్ని మానసికంగా ఫీలయ్యేట్టు చేశారు. తద్వారా వాళ్లు మా ఇంటి చుట్టుతా వుండడం అనేది పెద్ద భారంగా వుండేది. చిన్న చిన్న పనులు చెప్పే ప్రయత్నం చేసినప్పుడల్లా కోపం వచ్చేది.

మా చుట్టూతా వున్న ఇళ్లల్లో కొన్ని పూలచెట్లు, జామచెట్లు వుండేవి. పిల్లకాయ చేష్టలతో పూలను, కాయలను తెంపుకున్నప్పుడు వాడకట్టంతా వినబడేటట్టు ఎవర్రా అంటూ బండబూతులు ఆడవాళు తిట్టేవాళ్లు. పోనీ అడిగితే ఇస్తారా అంటే ఈసడించడం తప్ప గౌరవించలేదు. అలా వారి ఉనికి మాకు బాధాకరంగా పరిణమించింది. ఎవరి జోలికి పోవద్దుబిడ్డా అంటూ అమ్మ ఆ తిట్లను వింటూ సముదాయించేది.

జగిత్యాల పాతగంజ్‌లో రాజరాజేశ్వర తడుకల సినిమా టాకీస్ నడిచేది. అది నిప్పంటుకొని కాలిపోయింది. దాని సామాను కొంత మిగిలిపోయింది. దాని పార్టనర్‌లలో ఒకరు తన వంతుకు వచ్చిన సామాను తీసుకొని మా ఇంట్లో పెట్టాడు. నెలకు మూడు రూ.లు కిరాయి ఇచ్చే వాడు. మా వీధిలోనే ఆయన వుండే వాడు. ఎల్లాపు, వెలమ కులానికి చెందిన ఆయన గంభీరంగా, ఎస్.వి.రంగారావులా వుండేవాడు. కిరాయి రెగ్యులర్‌గా ఇచ్చేవాడు కాదు. రెండు నెలలు చూసి అమ్మ కిరాయి అడుక్కు రమ్మని నన్ను పంపేది. ఆయన వద్దకు వెళ్లి కిరాయి అడిగితే రేపు, మాపు ఇస్తానంటూ బెదిరించేవాడు. ఆయన పట్ల మా కులంలో వ్యతిరేకత ఉండేది. పద్మశాలి కులానికి చెందిన ఒకావిడను ఉంచుకొన్నాడని అందుకు వ్యతిరేకంగా అతన్ని నిలదీయలేని బలహీనతతో ఆవిడను సాంఘిక బహిష్కరణలాగా దూరం వుంచేవాళ్లు. కాని కాస్త కలిగినట్టుగా వుండటంతో, బాలికలకు ఆమె బీడీలు చేయడాన్ని నేర్పుతూ కలుపుగోలుగా వుంటూ వచ్చేది. క్రమంగా అందరిలో భాగంగా భావించారు. అయినప్పటికీ ఆమె ఎక్కడికి కులం వాళ్ల ఇంటికి భోజనాలకు వెళ్లేది కాదు.

ఎంతో కష్టపడి ఈతముల్లు కుచ్చుకుంటుంటే ఈతచెట్టు ఎక్కి దులిపి ఈతపండ్లు తీసుకొని వచ్చి మార్కెట్ రోడ్డు షాపులో గద్దెలమీద పొద్దున్నే కుప్పలు పెట్టి అమ్మే ప్రయత్నం చేశాను. కొందరు ముస్లిం పిల్లలు బెదిరించి ఈతపండ్లు ఎత్తుకుపోయేవారు. ముస్లింల దాష్టీకం 1955-60లలో బాగా ఎక్కువగా ఉండేది. సవాసేరు (350 గ్రా) కూరగాయలు కొంటే చేతికి వచ్చినన్ని పట్టి కొసరుకింద సంచిలో బలవంతంగా వేసుకునేవారు. అటు కదలగానే ఇటు లోలోపల తిట్టుకునేవారు. చిన్నప్పుడు జానపద సినిమాలు, పౌరాణిక సినిమాలు బాగా ఇష్టం. సాంఘిక సినిమాలు... ఏమున్నది. అంత మనతీరే ఉన్నరు అని ఎద్దేవా చేసేవాళ్ళం. కాంతారావు, దేవిక, రాజశ్రీ హీరోహీరోయిన్లుగా వచ్చిన జానపద సినిమాలను ఎంతో అభిమానంతో చూసేవారు. క్రమంగా కాంతారావుకు బదులు ఎన్‌టి రామారావు జానపదాలు, పౌరాణికాలు నటిస్తుంటే కాంతారావును కావాలని వెనక్కి నెట్టి ఆ స్థానాన్ని ఎన్‌టి రామారావు ఆక్రమించడం పట్ల కోపంగా ఉండేది. అక్కినేని నాగేశ్వరరావు సాంఘిక సినిమాల పట్ల తృణీకారం, తేలికభావంతో పెద్దగా చూసేవాళ్ళం కాదు.

(మిగతాభాగం రేపటి సంచికలో..)

# గుడుంబా తయారు చేస్తున్న వ్యక్తి అరెస్ట్



బెల్లంపల్లి: డిసెంబర్ 15 ప్రజా పాలన ప్రతినిధి: మంచిర్యాల జిల్లా , బెల్లంపల్లి మండలం పెద్దభూద గ్రామానికి చెందిన తుంగడ నరేందర్ అనే వ్యక్తిని గుడుంబా తయారు చేస్తుండగా అరెస్టు చేసినట్లు టాస్క్ ఫోర్స్ సి ఐ మహేందర్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ నాటుసారా ( గుడుంబా) తయారు చేస్తూ అమ్ముతున్నాడని అందిన ముందస్తు సమాచారం మేరకు పోలీస్ కమిషనర్ ఎస్, చంద్రశేఖర్ ఆదేశానుసారం బుధవారం తుంగడ నరేందర్ ఇంట్లో సోదాలు చేయగా అక్కడ సుమారు 2 లీటర్ల గుడుంబా, మరియు 50 లీటర్లు గుడుంబా తయారీకి సిద్ధంగా వున్న బెల్లం పానకం లభ్యం అయ్యాయని తెలిపారు. ఈ సోదాల్లో యస్.ఐ.లచ్చన్న మరియు టాస్క్ ఫోర్స్ సిబ్బంది శ్రీనివాస్,శ్యామసుందర్ లు పాల్గొన్నారని ఆయన తెలిపారు.

# అదివాసి గిరిజనులకు స్వేటర్ల పంపిణీ



జన్నారం రూరల్, డిసెంబర్ 15, ప్రజపాలనప్రతినిధి. మండలంలోని మారుమూల ఆదివాసీ గిరిజన గ్రామం రాయికుంటలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రచార కమిటీ చైర్మన్ మదుయాష్కీ పుట్టిన రోజు ను పురస్కరించుకుని ఆ గ్రామ గిరిజనుల కు ఎఐసిసి రిసెర్చ్ డిపార్ట్మెంట్ తెలంగాణ కో-అర్డినేటర్ వినోద్ నాయక్ అదర్యంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు బుధవారం స్వేటర్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అద్యయక్షుడు బోర్లకుంట ప్రభుదాస్ ,నాయకులు సోహైల్, బన్నీ, సురేష్ , గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# రెండో రోజుకు చేరిన కాంట్రాక్ట్ కార్మికుల రిలే నిరాహార దీక్షలు



బెల్లంపల్లి: డిసెంబర్ 15 ప్రజా పాలన ప్రతినిధి: బెల్లంపల్లి ఏరియా ఆస్పత్రిలో గతంలో పనిచేసిన కాంట్రాక్టు కార్మికులను విధుల్లో కి తీసుకోకుండా అలసత్వం ప్రదర్శిస్తున్నారని ఏ ఐ టి యు సి ఆధ్వర్యంలో ఆస్పత్రి ముందట చేపట్టిన నిరాహార దీక్షలు బుధవారంనాటికి రెండవ రోజుకు చేరుకున్నాయి.నిరాహార దీక్షలకు స్థానిక టి.యన్.టి.యు.సి నాయకులు మని రామ్ సింగ్ ఆధ్వర్యంలో వారికి సంఘీభావం తెలుపుతూ నిరాహార దీక్ష శిబిరాన్ని సందర్శించి ఆయన మాట్లాడారు. కాంట్రాక్ట్ కార్మికులను బే శరత్ గా విధుల్లోకి తీసుకోవాలని లేనిపక్షంలో పోరాటాలను ఉద్ధృతం చేయాల్సి వస్తుందని వారు హెచ్చరించారు.రెండో రోజు నిరాహార దీక్షలకు కాంట్రాక్టు కార్మికులకు సంఘీభావం తెలుపుతూ ఏ ఐ టి సి నాయకుడు చిప్ప నరసయ్య, దాగమ్ మల్లేష్, రత్నమ్ ఐలయ్య, పుల్లూరు మల్లయ్య, డి ఆర్ శ్రీధర్, మరియు టి ఎన్ టీ యు సి నాయకులు మని రామ్ సింగ్, బొల్లు మల్లయ్య, చింతల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో ఆదర్శవంతమైన పల్లె పాలన

### వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్



వికారాబాద్ బ్యూరో 15 డిసెంబర్ ప్రజాపాలన : తెలంగాణ రాష్ట్రంలో ఆదర్శవంతమైన పాలన కొనసాగుతుందని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. బుధవారం మర్పల్లి మండల పరిధిలోని గుండ్ల మర్పల్లి, పిల్లిగుండ్ల గ్రామాలలో మీతో నేను కార్యక్రమంలో భాగంగా టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నాదిరీగ శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో గుండ్ల మర్పల్లి సర్పంచ్ కె.శివకుమార్, పిల్లిగుండ్ల సర్పంచ్ కుమ్మరి పాండులతో కలిసి గల్లీ గల్లీ తిరుగుతూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి లికెసిఆర్‌లి పాలనాదక్షతో నూతన గ్రామ పంచాయతీల ఏర్పాటుకు అవకాశం కల్పించి పల్లె ప్రగతి, పల్లె ప్రకృతి వనం, వైకుంఠ ధామాలు, గ్రామ పంచాయతీలకు ట్రాక్టర్ లు వంటి వాటితో పల్లె పల్లె అభివృద్ధి చెందేలా నూతన శకం ప్రారంభించారన్నారు. గ్రామాలలో మురుగు కాలువల నిర్మాణం మరియు రోడ్ల నిర్మాణానికి కృషి చేద్దామన్నారు. మిషన్ భగీరథ నీరు అందించడంలో పెండింగ్ పనులు వెంటనే పూర్తిచేయాలన్నారు. గ్రామాలలో ఇళ్ల మధ్యలో ఉన్న ట్రాన్స్ఫార్మర్ల చుట్టూ కంచెలు ఏర్పాటు చేసి గ్రామంలో మరియు పంట పొలాల వద్ద వేలాడుతున్న విద్యుత్ తీగలను వెంటనే సరి చేయాలని, విద్యుత్ అధికారులను ఆదేశించారు. నూతనంగా నిర్మాణం అయిన కాలనీలలో విద్యుత్ స్థంభాలు ఏర్పాటు చేసి విద్యుత్ అందించాలన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మధుకర్, ఎంపిపి భట్టు లలిత రమేష్, వైస్ ఎంపిపి మోహన్ రెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్, నాయబ్ గౌడ్, ఎంపిడిఓ వెంకట్రామ్ గౌడ్, ఎంఆర్ఓ, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు కార్యకర్తలు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులను యదార్థంగా మోసం చేసిన మల్లికార్జున సురేందర్రెడ్డి



ఇబ్రహీంపట్నం డిసెంబర్ తేదీ 15 ప్రజా పాలన ప్రతినిధి : ఇబ్రహీంపట్నం మండలం పరిధిలో కొంగరకాలన్ గో దాస్ బుడ్డ జంగయ్య 274,275, 279గల సర్వే నెంబర్ కు 93 ఎకరాలకు పిటి హోల్డర్ గౌదస్ బుడ్డ జంగయ్య వారి కుమారులు ఆగు, రామయ్య నరసింహ తండ్రి జంగయ్య,1993, లో,25 సక్షన్ ఆర్డర్ రావడంతో అందులో 12 ఎకరాల 20 గుంటల రామయ్య రావడంతో అయితే నరసింహ కు12 ఎకరాల 20 గంటలు తండ్రి భాగము 25 ఎకరాలు లబ్ధిదారులకు పంపిణీ చేశారు, రామయ్య కుమారులకు ముగ్గురు కిష్టయ్య, వెంకటేష్, జనార్ధన్, వారి కూతుర్లు లక్ష్మమ్మ., భారతమ్మ, పుణ్యాలు, అమృత, రామయ్య సంతానానికి చెందినవారు. వారి దగ్గర మల్లికార్జున అనే వ్యక్తి మహేశ్వరం మండలం అమీర్ పేట్ గ్రామానికి చెందిన కే మల్లికార్జున అనే వ్యక్తి పట్టాదారు నుంచి కొంగరకలన్ కు చెందిన కిష్టయ్య వెంకటేశు జనార్ధన్ న్వార్కి మభ్యపెట్టి పట్టా పాసుబుక్కులు చేపిస్తానను అని మాయ మాటలతో టి మభ్యపెట్టి భూమిని కాజేసిన బకాసురుడు కే మల్లికార్జున్ అనే వ్యక్తి పాస్బుక్కులు ఇప్పిస్తానని మాయమాటలు చెప్ప చదువు రాని వారిని సంతకాలు పాస్ బుక్ ల కోసం సంతకాలు చేయించుకొని మీ పేరు మీద మీ పేరు మీద మీ చిన్నాన్న పేరు మీద 25 ఎకరాల పాసుబుక్కులు చేయిస్తానని నమ్మ పలికిన కే మల్లికార్జున్ వారిని నమ్మి సంతకాలు పెట్టి నమి మోసపోయిన రామయ్య వారసులు మేము పెట్టిన సంతకాలను ఆధారం చేసుకుని కొలన్ సురేందర్రెడ్డి కి అమ్మిన దని మాకు తెలియడంతో మా భూమి పైకి మేము వెళ్లడంతో వారికి మాకు వివాదం మా భూమి లో మేము యధావిధిగా సాగు చేస్తున్న సందర్భంలో సురేందర్రెడ్డి అనుచరులతో దౌర్జన్యానికి పాల్పడుతూ రౌడీయిజం చెలాయిస్తూ మాపై మార్బలంతో డోజర్ రథం జెసిబి లతో మా భూమి చదును చేయలని చూస్తున్నాడు మాది భూమి అంటూ మేము భూమి లోకి వెళ్లడంతో వారికి మాకు మధ్య వాగ్వివాదం జరిగింది ఆ సందర్భంలో మా భూమి కోసం కోర్టును ఆశ్రయించడం జరిగింది కోర్టు నుంచి ఇంజక్షన్ ఆర్డర్ తెచ్చుకోవడం అహర్నిశలు కృషి చేశాం అందులో భాగంగా కోర్టు మా ఫేవర్ గా ఇంజక్షన్ ఆర్డర్ ఇవ్వడం జరిగింది మా అన్నదమ్ముల మా పెద్దన్నయ్య కృష్ణయ్య అనే వ్యక్తి మాకు తెలియకుండానే 12 ఎకరాల 20 గుంటల భూమిని అన్నదమ్ముల తెలియకుండా అమ్మ చూపాడు ఈ విషయంలో లో తమ్ముళు వెంకటేష్ జనార్ధన్ అనే వ్యక్తి అడగగా కొలల్ సురేందర్ రెడ్డి మీరు కూడా మాకు సంతకాలు చేశారు అని మీ అన్నయ్య కిష్టయ్య మాకు రిజిస్ట్రేషన్ చేశారని అంటున్నాడు ఈ భూమిలో లో ఎలాంటివి మీకు అర్హత లేదని కొలన్ సురేందర్ రెడ్డి అన్నారు. కొంగరకలాన్ గ్రామానికి చెందిన పట్టాదారు లం గో దాస్ వెంకటేష్, జనార్ధన్, ఈరోజు వరకు భూమిలో వ్యవసాయం చేస్తూ పంటలు సాగిస్తూ కొనసాగిస్తున్నాం ఈ మధ్యకాలంలో కొలన్ సురేందర్ రెడ్డి భూమి నాది అంటూ మాపై దౌర్జన్యానికి పాల్పడుతున్నాడు మేము కొంగర గ్రామానికి చెందిన వెంకటేష్ జనర్ధన్ మేము గవర్నమెంటు కు మనవి చేసుకుంటునాము మాపై దయవుంచి మా భూమిని మాకు పించ గలరని ప్రభుత్వాన్ని కోరుతున్నాము.

# పుష్ప ఆడియో రిలీజ్ గ్రాండ్ సక్సెస్

### అల్లుఅర్జున్ ఫ్యాన్స్ అధ్యక్షుడు గడ్డం రవికుమార్



మేడిపల్లి, డిసెంబర్ 15 (ప్రజాపాలన ప్రతినిధి) :హైదరాబాద్ రామంతపూర్లో రాష్ట్ర అల్లు అర్జున్ ఫ్యాన్స్ అధ్యక్షుడు గడ్డం రవి కుమార్ ఆధ్వర్యంలో పుష్ప ఆడియో రిలీజ్ గ్రాండ్ సక్సెస్ అయినందుకు సంబరాలు జరుపుకున్నారు. సినిమా ఎప్పుడు రిలీజ్ అవుతుందని యావత్ ప్రపంచం ఎదురు చూస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. సినిమా అన్ని రికార్డులను బద్దలు కొడుతుందని సినిమా చరిత్రలోనే ఒక రికార్డు సృష్టిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. సినిమా రిలీజ్ రోజు పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకోనున్నట్లు గడ్డం రవి కుమార్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పరిటాల సాంబశివరావు, డీజే సాయి, సంతోష్, మహేష్ పాల్గొన్నారు.

# మాదిగ విద్యార్థుల మహాసభ ఢిల్లీలో



కొడిమ్యాల, డిసెంబర్ 15 (ప్రజాపాలన ప్రతినిధి): ఢిల్లీ కేంద్రంలో మాదిగ విద్యార్థుల మహాసభలో పాల్గొన్న కొడిమ్యాల మండలానికి చెందిన విద్యార్థులు మరియు ఎమ్మార్పీఎస్ నాయకులు ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత కొరకై పార్లమెంట్లో పెట్టాలని కోరస్ ఈ మందకృష్ణ మాదిగ గారి ఆధ్వర్యంలో జరిగిన మాదిగ విద్యార్థుల మహాసభలో వారు మాట్లాడుతూ తెలంగాణలోని అన్ని రాజకీయ పార్టీల ఎంపీలు వర్గీకరణ గురించి పార్లమెంట్లో మాట్లాడి మద్దతు తెలపాలని వారిని కోరడం అని అన్నారు కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సోషల్ మీడియా జిల్లా ఇన్చార్జి సురుగు శ్రీను జగన్ కొత్తూరి రాజు, మల్యాల సందీప్, కొత్తూరి దేవయ్య. సురుగు అనిల్ కుమార్ కొత్తపెల్లి రోహిత్ రామంచ అభిరామ్, శేఖర్, రాజేష్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కాంగ్రెస్ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీగౌడ్ జన్మదిన వేడుకలు



కోరుట్ల, డిసెంబర్ 15 (ప్రజాపాలన ప్రతినిధి):కోరుట్ల పట్టణంలోనీ ఆదర్శనగర్ కాలనీ లో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్ జన్మదిన వేడుకలు పట్టణ కాంగ్రెస్ మరియు మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎర్రవల్లి గ్రామంలో దుప్పట్లు పంపిణీ

### ఉప సర్పంచ్ నజీమున్నీసా బేగం



వికారాబాద్ బ్యూరో 15 డిసెంబర్ ప్రజాపాలన : వయోవృద్ధులకు చలిదుప్పట్లు పంపిణీ చేశామని ఎర్రవల్లి ఉప సర్పంచ్ నజీమున్నీసా బేగమ్ అన్నారు. బుధవారం వికారాబాద్ మండల పరిధిలోని ఎర్రవల్లి గ్రామంలో 60 మంది వయోవృద్ధులకు చలిదుప్పట్లు (రగ్గులు) పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తాను సంపాదించిన ధనములో కొంత భాగాన్ని బీదసాదలకు పంపిణీ చేయడం పూర్వజన్మ సుకృతమని పేర్కొన్నారు. సాటి మనుషుల కష్టాలలో నా భాగస్వామ్యం కల్పించిన పెద్దలందరికి కృతజ్ఞురాలిగా ఉంటానని విశ్వాసం వ్యక్తం చేశారు. వయోవృద్ధులకు చలిదుప్పట్లు అందజేయడంలో నాకు సహకరించిన టిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు గఫార్ కు అభివందనాలు తెలిపారు. కులమతాలకు అతీతంగా అన్ని సామాజిక వర్గాల వయోవృద్ధులకు చలిదుప్పట్లు అందించడం నా జీవితంలో మరువలేని తీపి జ్ఞాపకంగా మిగిలి పోనున్నదని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు విజయ, లక్ష్మి , మాజీ సర్పంచ్ పెంటయ్య, నవాజ్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రీమియర్స్ లో ‘పుష్ప’ తగ్గేదే లే..!




అల్లు అర్జున్ – సుకుమార్ కాంబినేషన్ లో తెరకెక్కిన ‘‘పుష్ప’’ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. క్రిస్మస్ పండక్కి వారం ముందుగా ఈ శుక్రవారం (డిసెంబర్ 17) ‘పుష్ప: ది రైజ్’ వరల్డ్ వైడ్ గా గ్రాండ్ గా విడుదల కానుంది. అయితే అంతకంటే ముందే భారత కాలమానం ప్రకారం గురువారం యూఎస్ లో ప్రీమియర్స్ పడనున్నాయి. సినిమా ఫస్ట్ టాక్ బయటకు వచ్చేది ప్రీమియర్స్ ద్వారానే కాబట్టి.. పుష్ప మాస్ పార్టీ కోసం అందరూ ఆతృతగా ఎదురుచూస్తున్నారు. అడ్వాన్స్ బుకింగ్స్ లో ‘పుష్ప’ పార్ట్– 1 సినిమా అదరగొడుతోంది. తెలుగు రాష్ట్రాల్లో ప్రీ బుకింగ్స్ ఓపెన్ చేసిన కొన్ని గంటల్లోనే ఫస్ట్ డే దాదాపుగా అన్ని షోల టికెట్స్ అయిపోయి హౌస్ ఫుల్ బోర్డ్స్ పెడుతున్నారు. ఇక యూఎస్ ప్రీ బుకింగ్ సేల్స్ లోనూ పుష్ప తన రేంజ్ ఏంటో చూపించింది. ఒక గంటలోనే 350%ఖ% డాలర్లకు పైగా ప్రీ సేల్స్ తో దూసుకుపోతోంది. అయితే బన్నీ సినిమా ప్రీమియర్ షోలకు సంబంధించి సోషల్ మీడియాలో వచ్చిన రూమర్స్ అభిమానులను కాస్త కలవరపాటుకు గురిచేశాయి.‘పుష్ప: ది రైజ్’ ఫైనల్ కాపీ ఇంకా రెడీ కాలేదని.. సుకుమార్ దీనిపై వర్క్ చేస్తూనే ఉన్నారని ట్విట్టర్ వేదికగా రూమర్స్ స్ప్రెడ్ అయ్యాయి. ఇది ఎప్పటి నుంచో ఈ సినిమా కోసం ఎదురు చూస్తున్న అల్లు అర్జున్ అభిమానులతో పాటుగా సినీ ప్రియులను నిరుత్సాహ పరిచింది. అయితే దీనిపై యుఎస్ డిస్ట్రిబ్యూటర్స్ సోషల్ మీడియా వేదికగా డౌట్స్ క్లియర్ చేసారు. ‘పుష్ప’ సినిమా ప్రీమియర్ షోలు ఎట్టిపరిస్థితుల్లోనూ షెడ్యూల్స్ ప్రకారం ప్రదర్శించబడతాయని స్పష్టం చేసారు. దీంతో బన్నీ ఫ్యాన్స్ ఊపిరి పీల్చుకున్నారు.కాకపోతే యూఎస్ మరియు నార్త్ సర్కిల్స్ లో ‘పుష్ప: ది రైజ్’ సినిమాపై ‘స్పైడర్ మ్యాన్: నో వే హోమ్’ ప్రభావం పడే అవకాశం ఉంది. అయినప్పటికీ అల్లు అర్జున్ సినిమాకు హిట్ టాక్ వస్తే మాత్రం అక్కడ షోల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. ఇక దక్షిణాదిలోబన్నీ సినిమాకు ఎలాంటి డోకా లేదు. ఇటీవల వచ్చిన ‘అఖండ’ సినిమా బ్లాక్ బస్టర్ గా నిలవడంతో.. కరోనా సెకండ్ వేవ్ తర్వాత టాలీవుడ్ నుంచి పాన్ ఇండియా స్థాయిలో వస్తున్న ‘పుష్ప’ సినిమా ఎలాంటి విజయాన్నినమోదు చేస్తుందో అని అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. కాగా శేషాచలం అడవుల్లోని ఎర్రచందనం స్మగ్లింగ్ బ్యాక్ డ్రాప్ లో తెరకెక్కిన ‘పుష్ప’ చిత్రంలో అల్లు అర్జున్ పుష్పరాజ్ గా అలరించనున్నారు. రష్మిక మందన్నా హీరోయిన్ గా నటించగా.. ఫహద్ ఫాజిల్ – అనసూయ – సునీల్ – అజయ్ ఘోష్ – అజయ్ – ధనుంజయ కీలక పాత్రలు పోషించారు. దేవిశ్రీప్రసాద్ ఈ చిత్రానికి సంగీతం సమకూర్చారు. మిరోస్లా కుబా బ్రోజెక్ సినిమాటోగ్రఫీ అందించారు. ముత్తం శెట్టి మీడియా సహకారంతో మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ పై నవీన్ ఎర్నేని – రవిశంకర్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ‘పుష్ప: ది రైజ్’ తెలుగు తమిళ మలయాళ కన్నడ హిందీ భాషలు కలిపి ప్రపంచవ్యాప్తంగా 3 వేలకిపైగా థియేటర్లలో విడుదల కానుంది.

# ఇంత గ్యాప్ రావడానికి కారణం అదే: ఎస్వీ కృష్ణారెడ్డి




ఎస్వీ కృష్ణా రెడ్డి తాను ఇండస్ట్రీకి వచ్చినప్పుడే అందరూ కుటుంబ సమేతంగా చూడదగిన సినిమాలు చేస్తానని చెప్పారు. ఆ తరువాత ఆయన అదే మాటకి కట్టుబడ్డారు. అందువలన ఫ్యామిలీ ఆడియన్స్ ఆయన సినిమాలకి ఎక్కువ ప్రాధాన్యతనిచ్చేవారు. ఒక వైపున కామెడీని మరో వైపున సెంటిమెంట్ ను సమానంగా నడిపిస్తూ ఆయన అనేక విజయాలను అందుకున్నారు. అలాంటి ఎస్వీ కృష్ణారెడ్డి ‘ఓపెన్ హార్ట్ విత్ ఆర్కే’లో మాట్లాడుతూ తన కెరియర్ కి సంబంధించిన అనేక విషయాలను ప్రస్తావించారు.“నేను మా ఊరు దాటిన దగ్గర నుంచి గైడెన్స్ అంతా కూడా అచ్చిరెడ్డిగారిదే. ఈ రోజుకి కూడా ఆయన నన్ను అంటిపెట్టుకునే ఉంటారు. నన్ను డిజైన్ చేసింది .. నేను ఎందుకు పనికి వస్తానో చెప్పింది .. దర్శకత్వం వైపు నడిపించింది అచ్చిరెడ్డిగారే. అందువల్లనే నేను వరుస సినిమాలు చేసుకుంటూ వెళ్లాను. అలా మా ప్రయత్నానికి భగవంతుడి అనుగ్రహం కూడా తోడైంది. ఎంత టాలెంట్ ఉన్నప్పటికీ అదృష్టం కలిసి రావాలి .. అదృష్టవే భగవంతుడి అనుగ్రహం. అది లేకపోతే ఎవరూ చేసేదీ ఏమీ ఉండదనేది నా అభిప్రాయం.సక్సెస్ వచ్చినప్పుడు పొంగిపోకూడదు .. కష్టం వచ్చినప్పుడు కుంగిపోకూడదు. ఆ విషయాన్ని వంటబట్టించుకోవడం వల్లనే నేను గర్వాన్ని తలకెక్కనీయలేదు. అన్ని రోజులు ఒకలా ఎప్పుడూ ఉండవు .. మనకంటే టాలెంట్ ఉన్నవారు ఎంతోమంది ఉన్నారు. అయితే అన్నీ నేనే చేసుకుంటూ మిగతా వాళ్లకి అవకాశం ఇవ్వలేదనే మాటను కొంతవరకూ నేను ఒప్పుకుంటాను. ఒకప్పుడు నేను వరుసగా 40 సినిమాలు చేశాను .. మరి ఇప్పుడు నాకు అవకాశాలు ఏవి? ఎవరు అవకాశం ఇస్తారు? అందుకే అవకాశం వచ్చినప్పుడు లాక్కోవాలి .. కుదిరినప్పుడు చేసుకోవాలి. నేను చేసింది అదే. పదేళ్ల గ్యాప్ వచ్చినా ఇటు ప్రేక్షకులు గానీ .. అటు ఇండస్ట్రీగాని నన్ను మరిచిపోలేదు .. అది నా అదృష్టం. ఇప్పటికీ నా గురించి .. నా సినిమాల గురించి మాట్లాడుకుంటున్నారు. నేను గానీ .. అచ్చిరెడ్డిగారు గాని ఆర్ధికంగా బాగానే ఉన్నాము. ఒక దశ తరువాత సొంత సినిమాలు తీయకూడదని నిర్ణయించుకున్నాము. ఆ నిర్ణయానికి కట్టుబడి ఉండటం వల్లనే గ్యాప్ వచ్చేసింది. నిజం చెప్పాలంటే ఇప్పుడు కూడా మేము సొంత సినిమాలు చేసుకోగలము. చాలామంది నిర్మాతలు ఆర్ధికంగా చితికి పోవడం మేము మా కెరియర్ తొలినాళ్లలోనే చూశాము .. అందుకే ఇలాంటి నిర్ణయం తీసుకున్నాము” అని చెప్పుకొచ్చారు.

# బ్రహ్మాస్త్రకు బాహుబలి రేంజు సీనుందా?




ప్రస్తుతం టాలీవుడ్ లో ఓ ఆసక్తికర చర్చ సాగుతోంది. వరుసగా పాన్ ఇండియా చిత్రాలు విడుదలవుతున్నాయి. పుష్ప తర్వాత సంక్రాంతి బరిలో మూడు పాన్ ఇండియా సినిమాలు వస్తున్నాయి. వీటన్నిటిలో బాహుబలి రికార్డుల్ని బ్రేక్ చేసే సినిమా ఏదీ? అన్న ఉత్కంఠ నెలకొంది.బాహుబలి స్టార్ ప్రభాస్ నటించిన రాధేశ్యామ్ తో పాటు రాజమౌళి ఆర్.ఆర్.ఆర్ .. పవన్ కల్యాణ్ – రానాల భీమ్లా నాయక్ సంక్రాంతి బరిలో ఉన్నాయి. వీటిలో ఏ చిత్రం బాహుబలి రికార్డుల్ని కొడుతుంది? అన్నది సస్పెన్స్.మరోవైపు బాలీవుడ్ నుంచి బ్రహ్మాస్త్ర లాంటి భారీ పాన్ ఇండియా చిత్రాన్ని రిలీజ్ కి ప్లాన్ చేస్తున్నారు. నాలుగైదేళ్లుగా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో రణబీర్ –అమితాబ్ – నాగార్జున లాంటి ప్రముఖ స్టార్లు నటించారు. ఆలియాభట్ ఇందులో కథానాయిక. ఇంతటి భారీ తారాగణంతో తెరకెక్కిన ఈ సినిమా ఎందుకనో అంతకంతకు ఆలస్యమైంది. ఆయాన్ ముఖర్జీ లాంటి ట్యాలెంటెడ్ డైరెక్టర్ ఈ మూవీని తెరకెక్కిస్తున్నా ఏదీ పూర్తి కావడం లేదు. 2022లో ఈ మూవీ విడుదలవుతుంది. కానీ రిలీజ్ తేదీపై స్పష్టత లేదు. ప్రస్తుతానికి మోషన్ పోస్టర్ ని విడుదల చేయనున్నారు. మోషన్ పోస్టర్ కు ముందు బిగ్ బి బ్రహ్మాస్త్ర గ్లింప్స్ ని విడుదల చేశారు. 15 డిసెంబర్ (నేడు) న్యూ ఢిల్లీలో జరిగే ప్రత్యేక అభిమానుల కార్యక్రమంలో మోషన్ పోస్టర్ను విడుదల చేయడానికి బ్రహ్మాస్త్ర టీమ్ ఇప్పటికే ఏర్పాట్లు చేసింది. బ్రహ్మాస్త్ర నిస్సందేహంగా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న బాలీవుడ్ చిత్రాలలో ఒకటి. ప్రేక్షకులు ఈ భారీ చిత్రం విడుదల కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. తాజా గ్లింప్స్ లో ఏం ఉందో పరిశీలిస్తే ఈ చిత్రంలో శివగా నటిస్తున్న రణబీర్ కపూర్ ప్రత్యేక శక్తితో ఒళ్లంతా నిప్పుతో భగభగ మండుతూ కనిపిస్తున్నాడు. అతడి శరీరం గొప్ప విద్యుత్ శక్తితో మెరుస్తోంది. చేతులు చాచి అతడు ఎనర్జీని సంగ్రహిస్తున్న పోస్టర్ ఉత్కంఠను పెంచింది. ఇది సూపర్ హీరో తరహా చిత్రమని అర్థమవుతోంది. ఈ ప్రతిష్ఠాత్మక యాక్షన్–అడ్వెంచర్ మూవీని 2022లో తెలుగు– తమిళం– కన్నడ– మలయాళంలో విడుదల చేయనున్నారు. అయితే ఇన్నేళ్లలో బిగ్ బి కానీ రణబీర్ కానీ బాహుబలి రేంజు సినిమాని చేయలేకపోయారు. బాలీవుడ్ సహా ఇతర పరిశ్రమల్లోనూ ప్రయత్నించినా అంత ఈజీగా పనవ్వలేదు. బ్రహ్మాస్త్రను కూడా అన్ని భాషల్లో విడుదల చేసి బాహుబలి రేంజు హిట్టు కొట్టాలన్న ప్రయత్నం జరుగుతోంది. కానీ అది ఎంతవరకూ సఫలమవుతుంది? అన్నది వేచి చూడాలి.

# సమంత నెం.1 పొజిషన్ కంటిన్యూ




టాలీవుడ్ లో ఎంతో మంది కొత్త హీరోయిన్స్ తెరంగేట్రం చేస్తూనే ఉన్నారు. ప్రతి ఏడాది కొత్త హీరోయిన్స్ ఎంతో మంది ఎంట్రీ ఇస్తున్నారు.. పాత వారు మెల్ల మెల్లగా ఫేడ్ ఔట్ అవుతూ వెళ్తున్నారు. కాని కొందరు హీరోయిన్స్ మాత్రం కొత్త వారు ఎంత మంది వచ్చినా అలాగే కంటిన్యూ అవుతు న్నారు. దశాబ్ద కాలంగా టాలీవుడ్ లో కొందరు హీరోయిన్స్ టాప్ హీరో యిన్స్ గా కంటిన్యూ అవుతున్నారు. వారిలో సమంత.. తమన్నా.. అనుష్క.. కాజల్ లు ఉన్నారు. ఎంత కాలం అయినా కూడా వీరు అంటే అభిమానులకు మొహం మొత్తడం లేదు. వీళ్లు సినిమాలు చేసినా చేయకున్నా... పెళ్లిళ్లు చేసుకున్నా.. ఫ్లాప్ లు అవుతున్నా కూడా వారిని అభిమానులు ఆధరిస్తూనే ఉన్నారు. టాలీవుడ్ స్టార్స్ కు సంబంధించిన ర్యాంకింగ్స్ ను ఇచ్చే ఆర్మాక్స్ సంస్థ నవంబర్ నెలకు గాను తమ సర్వే ఫలితాన్ని విడుదల చేసింది.హీరోల విషయంలో ఎప్పటిలాగే టాప్ లో మహేష్ బాబు ఉన్నాడు. ప్రభాస్ నెం.2 స్థానంలో నిలిచాడు. హీరోల జాబితాతో పాటు హీరోయిన్స్ టాప్ 10 జాబితాను కూడా ఆర్మాక్స్ సంస్థ విడుదల చేసింది. ఈ జాబితాలో సమంత నెం.1 స్థానంను కొనసాగించింది. ఈ ఏడాది ఆరంభం నుండి ఆమె స్థానం పదిలంగానే ఉంటూ వస్తుంది. పెళ్లి.. విడాకులు.. సినిమాలు.. వెబ్ సిరీస్ లు ఇలా ఎన్నో విషయాలతో సమంత ఎప్పుడు మీడియాలో ఉంటూనే ఉంది. అందుకే ఆమె పాపులర్ స్టార్ గా అభిమానులు చెబుతున్నారు. సర్వే సంస్థ సమంతను నెం.1 గా చెబుతూ పేర్కొంటూ వచ్చింది. సమంత నెం.1 స్థానం లో కంటిన్యూ అవ్వగా రెండవ స్థానంలో కాజల్ అగర్వాల్ నిలిచింది. పెళ్లి చేసుకుని సినిమాలు తగ్గించినా కూడా కాజల్ ను అభిమానించే వారు చాలా మంది ఉన్నారు. నెం.3 స్థానంలో అనుష్క నిలిచింది. ఈమె సినిమాలు వచ్చి చాలా కాలం అవుతున్నాయి. అయినా కూడా ఆమెను అభిమానులు రెగ్యులర్ గా తల్చుకుంటూనే ఉన్నారు. ఇక నెం.4 స్థానంలో పూజా హెగ్డే నిచింది. ప్రస్తుతం టాలీవుడ్ హీరోలకు మోస్ట్ వాంటెడ్ అయిన పూజా హెగ్డే నెం.4 స్థానంతోనే సరిపెట్టుకోవాల్సి వచ్చింది. నెం.5 స్థానంను కీర్తి సురేష్ మరియు నెం.6 స్థానాలను సాయి పల్లవిలు దక్కించుకున్నారు. నెం.7 లో తమన్నా నిలువగా నెం.8 లో రష్మిక మందన్నా నిలిచింది. ఇక నెం.9 లో రకుల్ ప్రీత్ సింగ్ నిలువగా నెం.10 లో రాశి ఖన్నా నిలిచారు. ప్రస్తుతం వారు చేస్తున్న సినిమాల ఆధారంగా కాకుండా వారి స్టార్ డమ్ ఆధారంగానే.. అభిమానుల్లో ఉన్న ఆధరణతో వారికి స్థానాలు దక్కాయి.

# విక్కీ-క్యాట్ నిశ్చితార్థ ఫోటో వైరల్



డిసెంబర్ 9న రాజస్థాన్ లో జరిగిన వివాహం లో విక్కీ కౌశల్– కత్రిన జంట ఒకటైన సంగతి తెలిసిందే. పెళ్లి ఫోటోలు ఇప్పటికే అంతర్జాలంలో వైరల్ అయ్యాయి. ఈ పెళ్లిని లీకులేవీ లేకుండా అత్యంత గోప్యంగా జరుపుకోవడం టాక్ ఆఫ్ ది టౌన్ అయ్యింది.కాస్త డిలే అయినా కానీ వీరి నిశ్చితార్థం నుంచి కొన్ని ఫోటోలు అంతర్జాలంలోకి వచ్చాయి. విక్కీ కౌశల్ –కత్రిన జంట సోషల్ మీడియా హ్యాండిల్స్ లో పెళ్లి ఫోటోలను విడుదల చేస్తున్నారు. ఇంతలోనే కత్రినా హెయిర్ స్టైలిస్ట్ డేనియల్ బాయర్ స్టార్ జంట ఫోటోలను పంచుకున్నారు. ది సగాయ్ అంటూ వ్యాఖ్యను దీనికి జోడించారు.కత్రినా – విక్కీ ఇద్దరూ తమ ఖరీదైన గులాబీ రంగు దుస్తులలో కవలలుగా కనిపించారు. ప్రేమించడం.. గౌరవించడం..ఆదరించడం..! అని కత్రినా కైఫ్ ఈ పోస్ట్ కి క్యాప్షన్ ఇచ్చింది.మనోహరమైన ఈ జంట చిత్రాలలో శృంగారభరితంగా కనిపించింది. సబ్యసాచి డిజైనర్ దుస్తుల్లో తళతళా మెరిసింది ఈ జంట. ఇవన్నీ కొన్ని సెకన్లలో అభిమానులు.. స్నేహితులలో వైరల్ కాగా.. హృదయ ఎమోజీలు వ్యాఖ్యలతో రిప్లయ్ లు వచ్చాయి. కత్రినా గులాబీ రంగు పూల నెట్ చీరను ధరించి.. పూల ప్రింట్ ఫిల్ స్లీవ్స్ బ్లౌజ్ తో తలపై ధరించే షీర్ వీల్ తో ఎంతో ప్రత్యేకంగా కనిపించగా.. చేతిలో గులాబీ పువ్వుల బొకే పట్టుకుని కనిపించింది. విక్కీ మరోవైపు పీచు రంగు షేర్వానీ ధరించి రాయల్ గా కనిపించాడు. పెళ్లి ఫోటోలతో పాటు నిశ్చితార్థ ఫోటో కూడా వైరల్ గా మారాయి.




Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part ‘A’), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989